## నేపాల్, బంగ్లాదేశ్‌లలో...
# భారత్ చుట్టూ ఉగ్రవాద విస్తరణకు పాక్ కుట్ర

భారత్ చుట్టూ ఉగ్రవాదాన్ని విస్తరించేందుకు పాకిస్థాన్ కుట్రలు పన్నుతుందని భారత నిఘా వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం భారత సరిహద్దు దేశాలైన నేపాల్, బంగ్లాదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఉగ్ర నివాసాలు, శిక్షణ కేంద్రాలను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. బంగ్లాదేశ్, నేపాల్ సరిహద్దులకు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉగ్ర స్థావరాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు భారత ఇంటెలిజెన్స్‌ను ఉటంకిస్తూ ఆంగ్ల మాధ్యమ వార్తా సంస్థలు పేర్కొన్నాయి.ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ కార్యకలాపాలు మరింత వేగవంతమైనట్లు తెలుస్తోంది. ఉగ్రవాద శిక్షణ పొందే వారి కోసం బంగ్లాదేశ్, నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో కొత్త శిక్షణ శిబిరాలు, నివాస సముదాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. సరిహద్దులోని రాష్ట్రాల్లో ఇటీవల ఉగ్రవాద సంస్థలకు చెందిన వారిని అరెస్టు చేయగా, వారి విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను పెంచినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. పొరుగు దేశాల్లో విదేశీ నిధులతో ఏర్పాటవుతున్న పలు ప్రాజెక్టులపై కూడా నిఘా ఉంచినట్లు పేర్కొన్నాయి. లష్కరే తోయిబా, జైష్ ఏ మహమ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలు నేపాల్‌లో తమ సంస్థలను విస్తరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. ఆల్-ఖైదా, ఐసిస్ గత ఐదు నెలలుగా బంగ్లాదేశ్‌లో తమ కార్యకలాపాలను విస్తరించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశాయని తెలిపాయి.ఇందులో భాగంగా పాక్‌లోని పలు ప్రాంతాల నుంచి బంగ్లాదేశ్‌కు, నేపాల్‌కు నిరంతర వలసలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నాయి. ఆయా దేశాల్లో ఉగ్రవాద శిబిరాల నిర్మాణాలకు, నిర్వహణకు అవసరమైన నిధులను టర్కీ సమకూరుస్తున్నట్లు సమాచారం. ఢాకాలోని జమాత్-ఈ-ఇస్లామీ కార్యాలయం పునరుద్ధరణకు టర్కీ నిఘా సంస్థ నిధులు సమకూర్చినట్లు కూడా ఈ నిఘా వర్గాలు వెల్లడించాయి.

## జడ్జీలపై ఆరోపణల ట్రెండ్.. సహించబోం: సీజేఐ గవాయ్ అసహనం

మొదటి పేజి తరువాయి

ఇలాంటి పద్ధతులను తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఎన్. పెద్ది రాజు అనే వ్యక్తిపై నమోదైన కోర్టు ధిక్కరణ కేసు విచారణ సందర్భంగా సీజేఐ సోమవారం ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌషుమి భట్టాచార్యపై పెద్ది రాజు తీవ్రమైన ఆరోపణలు చేశారు. దీనిపై సుప్రీంకోర్టు సుమోటోగా కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేసింది. అయితే, పిటిషనర్ పెద్ది రాజు చెప్పిన క్షమాపణను సదరు న్యాయమూర్తి అంగీకరిం చారని సీనియర్ న్యాయవాది సంజయ్ హెగ్డే కోర్టుకు తెలిపారు. దీంతో ధర్మాసనం ఈ కేసును మూసి వేసింది. అయినప్పటికీ, ఈ ధోరణిపై సీజేఐ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు."న్యాయస్థానానికి సేవకులుగా ఉండే న్యాయవాదులకు కోర్టు పట్ల ఒక బాధ్యత ఉంటుంది. శిక్షించడంలో కాదు, క్షమాపణ చెప్పినప్పుడు క్షమించడంలోనే చట్టం యొక్క గొప్పతనం ఉంటుంది. ఆరోపణలు ఎదుర్కొన్న హైకోర్టు న్యాయమూర్తే క్షమాపణను అంగీకరించారు కాబట్టి మేము ఈ కేసును ముందుకు తీసుకెళ్లడం లేదు. అయితే, న్యాయ మూర్తులపై ఆరోపణలు చేసే పిటిషన్లపై సంతకాలు చేసే ముందు న్యాయవాదులు చాలా జాగ్రత్తగా ఉండాలి" అని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.

కేసు నేపథ్యం ఏమిటి?

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఎస్సీ/ఎస్టీ చట్టం కేసులో హైకోర్టు ఉపశమనం కల్పించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ పెద్ది రాజు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన బదిలీ పిటిషన్‌లో తెలంగాణ హైకోర్టు న్యాయ మూర్తి పక్షపాతంతో వ్యవహరించారని, అనుచితంగా ప్రవర్తించారని తీవ్ర ఆరోపణలు చేశారు. దీనిపై జులై లో తీవ్రంగా స్పందించిన సుప్రీంకోర్టు, పిటిషన్‌ను వెనక్కి తీసుకునేందుకు నిరాకరించి.. రాజు, అతని న్యాయ వాదులకు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 23న పదవీ విరమణ చేయనున్న సీజేఐ గవాయ్, న్యాయ వ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసే ఇలాంటి చర్యల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

## అమెరికాలో ఏపీ విద్యార్థిని మృతి..
## ఆదుకునేందుకు కదిలిన ప్రవాస భారతీయులు

మొదటి పేజి తరువాయి

యార్లగడ్డ రాజ్యలక్ష్మి (23) మృతితో ఆమె కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం కావడంతో, ఆమె మృతదేహాన్ని స్వదేశానికి తరలించేందుకు అమెరికాలోని ప్రవాస భారతీయులు ముందుకొచ్చారు. 'గోఫండ్‌మీ' వేదికగా నిధులు సేకరిస్తున్నట్లు మృతురాలి బంధువు చైతన్య వెల్లడించారు. రాజ్యలక్ష్మి కృష్ణా జిల్లాలోని గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో విద్యనభ్యసించింది. అనంతరం, 2023లో ఎంఎస్ కంప్యూటర్ సైన్స్ చదివేందుకు అమెరికాలోని టెక్సాస్‌లో గల యూనివర్సిటీ ఆఫ్ న్యూహెవన్‌లో చేరింది. ఇటీవల తన కోర్సును పూర్తి చేసి స్నేహితులతో కలిసి ఉద్యోగ ప్రయత్నాల్లో ఉంది. ఈ క్రమంలో ఆమె అనారోగ్యానికి గురయింది. ఈ నెల 6వ తేదీ రాత్రి కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడిన రాజ్యలక్ష్మి... తనకు జలుబు, ఆయాసంగా ఉందని, చికిత్స కోసం 9న వైద్యుడి అపాయింట్‌మెంట్ తీసుకున్నానని తెలిపింది. అదే రోజు రాత్రి స్నేహితులతో కలిసి నిద్రపోయిన ఆమె, ఉదయం అల్పాహారం కోసం స్నేహితులు లేపగా కదలికలు లేకపోవడంతో ఆందోళన చెందారు. వెంటనే ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఆమె మరణానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు అక్కడి అధికారులు శవపరీక్ష నిర్వహిస్తున్నారు. రాజ్యలక్ష్మి కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటంతో మృతదేహాన్ని భారత్‌కు తరలించడం, అంత్యక్రియల ఖర్చులు, ఆమె పేరు మీద ఉన్న విద్యా రుణాలు తీర్చడం, తల్లిదండ్రులకు కొంత ఆర్థిక సాయం అందించడం కోసం భారత కమ్యూనిటీ ఈ నిధుల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## ధాన్యం కొనుగోలుపై మంత్రి నాదెండ్ల సమీక్ష...
# గోడౌన్లు సిద్ధం చేయాలని ఆదేశం

2025%-%26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు, కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) నిల్వపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ధాన్యం సేకరణ అనంతరం బియ్యాన్ని నిల్వ చేసేందుకు అవసరమైన గోడౌన్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలోని తన ఛాంబరులో రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ఏడాది కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ ధాన్యం కొనుగోళ్లలో చారిత్రాత్మక విజయం సాధించిందని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ఈ సీజన్‌లో కూడా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖకు 20 లక్షల మెట్రిక్ టన్నులు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ)కు 14 లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున సీఎంఆర్ బియ్యాన్ని నిల్వ చేసేందుకు గోడౌన్లను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.అనంతరం ధాన్యం మిల్లింగ్, నిల్వ ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని మంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. డ్రైయర్ల సౌకర్యం ఉన్న రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అక్రమాలకు తావులేకుండా ప్రతి గోడౌన్ వద్ద నిరంతర నిఘా కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, జిల్లాల వారీగా రైస్ మిల్లర్లు 1:2 నిష్పత్తిలో బ్యాంక్ గ్యారంటీలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు సుమారు 35 బ్యాంకులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి సూరిబాబు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. సివిల్ సప్లైస్ మేనేజింగ్ డైరెక్టర్ ఢిల్లీ రావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

## ఇది కల్తీ కాదు... హిందువుల విశ్వాసంపై
## ఉద్దేశపూర్వక దాడి: మంత్రి నారా లోకేశ్

గత ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వాడారన్న ఆరోపణలపై ఏపీ మంత్రి నారా లోకేశ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది కేవలం కల్తీ వ్యవహారం కాదని, హిందువుల విశ్వాసాలపై జరిగిన ఉద్దేశపూర్వక దాడి అని ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఈ వ్యవహారంలో నిజాలను బయటపెట్టిందని లోకేశ్ తెలిపారు. "ఇది కల్తీ కాదు.. హిందువుల విశ్వాసంపై ఉద్దేశపూర్వకంగా చేసిన దాడి. మన నమ్మకాన్ని అపవిత్రం చేసే ప్రయత్నం. ఇది భరతమాత ఆత్మపై జరిగిన నేరం" అని ఆయన అభివర్ణించారు. దోషులు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరని, వారికి కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు. పవిత్రమైన విషయాలతో చెలగాటమాడిన వారు తప్పకుండా తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందేనని లోకేశ్ స్పష్టం చేశారు. "ఎవరైతే పవిత్రతతో ఆడుకున్నారో వారు తగిన మూల్యం చెల్లించాలి... ఓం నమో వెంకటేశాయ" అని పేర్కొన్నారు.

## తెలంగాణ స్పీకర్?పై సుప్రీంకోర్టులో కోర్టుధిక్కార పిటిషన్ వేసిన కేటీఆర్

మొదటి పేజి తరువాయి

గడ్డం ప్రసాద్ పై బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టులో ధిక్కార పిటిషన్‌ను దాఖలు చేసింది. గతంలో అత్యున్నత న్యాయస్థానం నిర్దేశించిన మూడు నెలల గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని, ఇది కోర్టు ఆదేశాలను ధిక్కరించడమేనని పిటిషన్‌లో పేర్కొంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తరపున ఈ పిటిషన్ దాఖలైంది.మరోవైపు, ఎమ్మెల్యేలపై విచారణకు సంబంధించి తమకు మరింత గడువు కావాలని కోరుతూ స్పీకర్ కార్యాలయం సైతం ఇప్పటికే సుప్రీంకోర్టులో అదనపు పిటిషన్ దాఖలు చేయడం గమనార్హం. ఈ క్రమంలో, తమ ధిక్కార పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనాన్ని బీఆర్ఎస్ తరపు న్యాయవాది మోహిత్ రావు కోరారు. తమ కేసు విచారణకు రాకుండా అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన చీఫ్ జస్టిస్ గవాయ్... "నేను ఈ నెల 23న పదవీ విరమణ చేస్తున్నాను. ఆ తర్వాత నవంబర్ 24 నుంచి సుప్రీంకోర్టుకు సెలవులు" అని వ్యాఖ్యానించారు.వాదనలు విన్న అనంతరం, ఈ పిటిషన్‌పై విచారణను వచ్చే సోమవారం చేపడతామని ధర్మాసనం స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ పిటిషన్‌తో పాటు స్పీకర్ కార్యాలయం వేసిన అదనపు పిటిషన్‌పై కూడా సోమవారం విచారణ జరగడం ఖాయమైంది.

# జూబ్లీహిల్స్ లో లాస్ట్ మినిట్ రాజకీయం, ఊహించని మలుపు..!!

మొదటి పేజి తరువాయి




తాజా సమీకరణాల మేరకు హెూరా హెూరీ సమరం ఖాయంగా కనిపిస్తోంది. చివరి నిమిషంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అనూహ్య ఫలితం దిశగా పోలింగ్ ఉండే అవకాశం కనిపిస్తోంది. జూబ్లీహిల్స్ పోలింగ్ కోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది. అటు ప్రచారం ముగిసిన తరువాత ప్రధాన పార్టీల నేతలు చివరి ప్రయత్నాలు ప్రారంభించారు. పోలింగ్ ముగిసే వరకూ ఓటర్లను తమ వైపు తిప్పుకునే వ్యూహాలను స్థానిక కేడర్ తో అమలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ మంత్రులతో సమీక్ష చేసారు. పోలింగ్ పూర్తయ్యే వరకూ అప్రమత్తంగా ఉండాలని తేల్చి చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ పార్టీ ముఖ్య నేతలతో సమీక్ష చేసారు. భారీ స్థాయిలో ఓటింగ్ జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బీజేపీ నేతలు సైతం డివిజన్ల వారీగా తమ వంతు ప్రయత్నాలు చేస్తోంది. ఇక.. ఇప్పటికే పలు సర్వే నివేదికలు తమ అంచనాలను వెల్లడించాయి. మూడు పార్టీల మధ్య పోరు ఉన్నా.. రెండు ప్రధాన పార్టీల మధ్య హెూరా హెూరీ తప్పేలా లేదు. ఎవరికి వారు తమ గెలుపు పైన ధీమా వ్యక్తం చేస్తున్నాయి. అయితే.. సామాజిక సమీకరణాలు ఇక్కడ కీలకంగా మారాయి. కాంగ్రెస్ తొలి నుంచి అభ్యర్ధి ఎంపిక నుంచి ఓటింగ్ వరకు వ్యూహాత్మక నిర్ణయాలు అమలు చేసింది. మంత్రులను బరిలోకి దించింది. మిత్రపక్షాల సహకారం పరోక్షంగా అందుతోంది. బీఆర్ఎస్ గెలుపు పైన సర్వే నివేదికలతో మరింత పెంచుకుంది. బీజేపీ నేతలు లోక్ సభ ఎన్నికల ఫలితాలు రిపీట్ అవుతాయని చెబుతున్నారు. అయితే.. బస్తీ ప్రాంతాలు ఎక్కువ గా ఉండటం తో నాయకులు ప్రస్తుతం ప్రతి పోలింగ్ కేంద్రం, డివిజన్ వారీగా లెక్కలు వేస్తున్నారు. ఓ సామాజిక వర్గం ఓట్లపై దృష్టి సారించిన పార్టీలు అక్కడ సరికొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు. డివిజన్ల వారీగా పోలింగ్ ముగిసే వరకూ పక్కా వ్యూహాత్మకంగా వ్యవహ రించేలా ప్రణాళికలు సిద్ధం చేసాయి. అయితే, ఈ నువ్వా నేనా అన్నట్లుగా సాగుతున్న ఈ పోరు లో ఎవరు గెలిచినా మెజార్టీ స్వల్పమేననేది గ్రౌండ్ రిపోర్ట్. మరి ఓటర్ల తీర్పు ఏంటో వేచి చూడాల్సిందే..

## అమరావతి-విశాఖ ఎకనామిక్ రీజియన్... సీఎం చంద్రబాబు కీలక సమీక్ష

మొదటి పేజి తరువాయి

లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. ఈ సమీక్షలో భాగంగా శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు ఉన్న జిల్లాలను కలుపుకొని 'సమగ్ర విశాఖ ఎకనామిక్ రీజియన్'ను ఎలా అభివృద్ధి చేయాలనే దానిపై ప్రధానంగా చర్చించారు. ఈ ప్రాంతంలోని సహజ వనరులు, మౌలిక సదుపాయాలను వినియోగించుకుంటూ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా ఆర్థిక ప్రగతికి బాటలు వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ లక్ష్య సాధన కోసం ఒక పటిష్టమైన 'ఎకనామిక్ మాస్టర్ ప్లాన్' రూపొందించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ ప్రణాళికలో ఆయా జిల్లాల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, పెట్టుబడులకు అనువైన వాతావరణం కల్పించడం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, పర్యావరణ పరిరక్షణతో కూడిన సుస్థిరాభివృద్ధి సాధించడం వంటి కీలక అంశాలు ఉండాలని ఆయన సూచించారు. ఈ కీలక సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌తో పాటు ఆర్థిక, పర్యాటక, పారిశ్రామిక, రవాణా, ఐటీ, మున్సిపల్, వ్యవసాయ, ప్రణాళికా విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వారు తమ విభాగాల పరంగా చేపట్టాల్సిన చర్యలపై ముఖ్యమంత్రికి వివరాలు అందించారు.

# హిందూ బాలికలు టార్గెట్..
# పాతబస్తీలో డ్రగ్స్-లైంగిక దాడులు..

మొదటి పేజి తరువాయి

గ్యాంగ్ డ్రగ్స్‌కు అలవాటు చేశారని పలుమార్లు దాడి చేసిందని వారు తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఘటనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సోమవారం ట్వీట్ చేస్తూ, ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని తీవ్రంగా ఖండించారు. తల్లిదండ్రుల వాంగ్మూలం ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ దారుణ ఘటనపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. సీసీటీవీ ఫుటేజీల్లోనూ నిందితులు బాధిత బాలికను మళ్లీ డ్రగ్స్ కోసం తీసుకు వెళ్తున్న దృశ్యాలు రికార్డ్ అయ్యాయని తెలిపారు. తల్లిదండ్రులు బాలికను అస్వస్థత కారణంగా ఆసుపత్రికి తీసుకెళ్తుండగా, గ్యాంగ్ నాయకుడు వారిని అడ్డగించి, బలవంతంగా ఆమెను స్కూటర్‌పై తీసుకెళ్లిపోయాడు.. కానీ తల్లిదండ్రులు అతన్ని పట్టుకోలేకపోయారని తెలిపారు. దీనిపై తల్లిదండ్రులు పదేపదే విజ్ఞప్తులు చేసినప్పటికీ, పోలీసు అధికారులు ఎలాంటి దర్యాప్తు చేపట్టలేదని ఆరోపించారు. పోలీసులు డ్రగ్స్ వినియోగం, బాలికపై దాడి గురించి ఏ విధమైన విచారణ జరపలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ బాలిక భరోసా సెంటర్‌లో సహాయం పొందుతోంది.. కానీ బాలిక డ్రగ్ రాకెట్ పంజాలో ఇరుక్కుపోయి బాధపడుతోందని ఆవేదన చెందారు. ఓల్డ్ సిటీలోని ఒక పాఠశాలలో అధిక సంఖ్యలో హిందూ బాలికలు చదువుతున్న నేపథ్యంలో, ఆ స్కూల్‌ను లక్ష్యంగా చేసుకొని ఆ డ్రగ్స్ గ్యాంగ్ దారు ణాలకు పాల్పడుతున్నా, ఇప్పటివరకు నిందితులపై ఎలాంటి చర్య తీసుకోలేదని బండిసంజయ్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ఒకప్పుడు మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్
# : నేడు వైట్ హౌస్‌లో ట్రంప్‌తో భేటీ!

మొదటి పేజి తరువాయి

డొనాల్డ్ ట్రంప్ మధ్యప్రాచ్య పర్యటన సందర్భంగా మే నెలలో సౌదీ అరేబియాలో సిరియా అధ్యక్షుడు అల్-షారాతో మొదటిసారి సమావేశమయ్యారు. ఆ సమయంలోనే ట్రంప్ సిరియాపై ఉన్న ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించారు. తాజాగా నేడు (సోమవారం, నవంబర్ 10న) వైట్ హౌస్‌లో వీరిద్దరి మధ్య సమావేశం జరగనుంది. ఒకప్పుడు అహ్మద్ అల్-షారా ఒక భయంకరమైన ఉగ్రవాది. అప్పుడు అతడిని అబు మొహమ్మద్ అల్-గోలాని అనే పేరుతో పిలిచేవారు. 2003లో అమెరికా ఇరాక్‌పై దాడి చేయడానికి కొద్దికాలం ముందు అతడు అల్-ఖైదా ఉగ్రవాద సంస్థలో చేరాడు. 2006 నుంచి 2011 వరకు అల్-షారా అమెరికా జైలులో బందీగా ఉన్నాడు. ఆ తర్వాత ఉగ్రవాద కార్యకలాపాలు పెరిగినందుకు అమెరికా అతడిపై 10 మిలియన్ డాలర్ల రివార్డు కూడా ప్రకటించింది.

# కొద్ది సమయమే ఉంది

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలంతా ఓటు హక్కును వినియోగించుకోవాలని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత విజ్ఞప్తి చేశారు. "ఎన్నికలు ముగియడానికి కొద్ది సమయం మాత్రమే ఉంది. దయచేసి ఓటర్లంతా స్వచ్ఛందంగా తరలి వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలి'' అని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆమె మధ్యాహ్నం మీడియా సమావేశంలో మాట్లాడారు.ప్రజలెవరూ కాంగ్రెస్ పార్టీకి భయపడవద్దని, ధైర్యంగా బయటకు వచ్చి ఓటు వేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఇటువంటి రౌడీయిజాన్ని గతంలో ఏ ఎన్నికల్లోనూ చూడలేదని ఆమె అన్నారు. ప్రజలు ధైర్యంగా ఓటు వేస్తేనే ఈ దుర్మార్గపు ప్రభుత్వానికి బుద్ధి చెప్పినట్లు అవుతుందని ఆమె పేర్కొన్నారు. తన భర్త గోపీనాథ్ ఎన్నో ఎన్నికల్లో పోటీ చేశారని, కానీ ఇలాంటి దౌర్జన్యం ఎప్పుడూ చూడలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రజలివ్వని ప్రతిపక్ష హెూదా జగన్‌రెడ్డికి నేనెక్కడ నుంచి తెచ్చిస్తా..

'వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను. నా 44 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఇటువంటి రాజకీయాలు నేనెప్పుడూ చూడలేదు' అని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పెదపర్తిలోని పార్వతి రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం నిర్వహించిన రుద్రయాగ, నవ చండీయాగంలో ఆయన కుటుంబంతో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. 'మాజీ సీఎం జగన్‌కి ప్రజలే ప్రతిపక్ష హెూదా ఇవ్వకుండా పక్కన పెట్టారు. రాజ్యాంగాన్ని కాదని నేనెక్కడి నుంచి తెచ్చిస్తాను? దేశంలో ఎక్కడా లేని విధంగా 11 సీట్లు వచ్చిన పార్టీ ప్రతిపక్ష హెూదా అడగడం విడ్డూరంగా ఉంది.

# హజ్ కోటాపై భారత్, సౌదీ మధ్య ఒప్పందం- ఈసారి ఎంతమంది వెళ్లొచ్చంటే?

మొదటి పేజి తరువాయి



అనుభవాన్ని నిర్ధారించడానికి సౌకర్యాలు, రవాణా, వసతి, ఆరోగ్య సేవలను మెరుగుపరచడంపై చర్చలు జరిపారు. ఈ క్రమంలో భారత్, సౌదీ అరేబియా మధ్య ద్వైపాక్షిక హజ్ ఒప్పందం కుదిరింది. ఈ క్రమంలో ఇరుపక్షాలు ఒప్పందంపై సంతకాలు చేశాయి.

ప్రవాస భారతీయులతో రిజిజు భేటీ

కిరణ్ రిజిజు ఈ పర్యటన సందర్భంగా హజ్ యాత్ర%-%2026 కోసం జరుగుతున్న సన్నాహాలను గురించి తెలుసుకోవడానికి జెడ్డాలోని భారత రాయబార కార్యాలయం, కాన్సులేట్ జనరల్ అధికారులతో అంతర్గత సమీక్ష సమావేశాన్ని కూడా నిర్వహించారు. భారతీయ యాత్రికుల సంక్షేమం, సౌకర్యాన్ని నిర్ధారించడానికి సౌదీ అధికారులతో సమన్వయంగా, సన్నిహితంగా ఉండేందుకు కాన్సులేట్ బృందాలు చేసిన ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు. యాత్రికులకు అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, సౌకర్యాలపై ప్రత్యక్ష అవగాహన పొందడానికి జెడ్డాలోని టెర్మినల్-1, హరమైన్ స్టేషన్?తో సహా జెడ్డా, తైఫ్?లోని కీలకమైన హజ్, ఉమ్రా సంబంధిత ప్రదేశాలను కూడా కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పర్యటించారు. అలాగే జెడ్డా, తైఫ్?లోని ప్రవాస భారతీయులనుతోనూ కాసేపు ముచ్చటించారు.

'ఇరుదేశాల సంబంధాల బలోపేతంలో ఇదొక ముఖ్యమైన అడుగు'

కాగా, భారత్-సౌదీ అరేబియా మధ్య కుదిరిన ద్వైపాక్షిక హజ్ ఒప్పందంపై కిరణ్ రిజిజు హర్షం వ్యక్తం చేశారు. ఈ డీల్ ఇరుదేశాల సంబంధాలను మరింతగా బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన అడుగుగా అభివర్ణించారు. సౌదీ అరేబియా మంత్రి డాక్టర్ తౌఫిక్ బిన్ ఫజ్వాన్?తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించానని చెప్పారు. ఇరుదేశాలు ద్వైపాక్షిక హజ్ ఒప్పందంపై సంతకాలు చేశాయని వెల్లడించారు. 2026 సంవత్సరానికి భారతీయ యాత్రికులకు 1,75,025 హజ్ కోటా లభించిందని స్పష్టం చేశారు. "హజ్ యాత్ర 2026పై ఇరుదేశాల మంత్రులం చర్చించుకున్నాం. మా చర్చలు హజ్ యాత్రికులు అందరికీ సురక్షితమైన, సంతృప్తికరమైన దర్శనానికి కల్పించడమనే ఉమ్మడి నిబద్ధతను పునరుద్ఘాటించాయి" అని రిజిజు ఎక్స్ పోస్ట్?లో పేర్కొన్నారు. భారత్, సౌదీ అరేబియా మధ్య బలమైన సంబంధాలకు ఈ పర్యటన ఒక ముఖ్యమైన మైలురాయి అని కిరణ్ రిజిజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విభిన్న రంగాల్లో ముఖ్యంగా సాంస్కృతిక మార్పిడి, సమాజ సంక్షేమం కోసం సహకారాన్ని విస్తరించడానికి రెండు దేశాల ఉమ్మడి నిబద్ధతతో ఉన్నాయని తెలిపారు. కాగా, కిరణ్ రిజిజు సౌదీ పర్యటన వల్ల భారత్-సౌదీ అరేబియా మధ్య సంబంధాలు మరింత మెరుగుపడనున్నాయి. అలాగే ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి. అలాగే రిజిజు పర్యటనతో ఇరుదేశాల మధ్య పరస్పర గౌరవం, స్నేహం, సహకార స్ఫూర్తి మరింత బలపడింది. సౌదీ పర్యటనలో కిరణ్ రిజిజుతో అదనపు కార్యదర్శి (గల్ఫ్) అసీమ్ ఆర్. మహాజన్, మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ (హజ్) రామ్ సింగలతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఉంది. సౌదీ హజ్, ఉమ్రా మంత్రి ఆహ్వానం మేరకు ఈ పర్యటన చేశారు.

# నవంబర్? 18న ప్రమాణ స్వీకారం చేస్తా : తేజస్వి యాదవ్

మొదటి పేజి తరువాయి



సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, ఆర్?జేడీ నేతృత్వంలోని మహాగఠ్?బంధన్ బిహార్?లో? 'ఓట్ల చోరీని, వంచన'ను సహించదని స్పష్టం చేశారు. "బిహార్?లో మొదటి దశ అసెంబ్లీ ఎన్నికలు ముగిసి నాలుగు రోజులు గడిచింది. అయినా కూడా నంబర్? 6న వేసిన ఓటర్ల లింగం వారీ డేటాను ఈసీ వెల్లడించలేదు. ఇలా జరగడం ఇదే మొదటిసారి. గతంలో జెండర్-వైజ్ డేటాను వెంటనే ఇచ్చేవారు."

ఈసీ సరిగ్గా పని చేయడం ఆపేసింది!

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా నాయకత్వంలో ఎలక్షన్ కమిషన్ సరిగ్గా పనిచేయడం లేదని తేజస్వి యాదవ్? ఆరోపించారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ ?షాతో ఈసీ కుమ్మక్కై సమస్యలు సృష్టించడానికి ప్రయత్నిస్తే, అధికారులు తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని ఆయన హెచ్చరించారు. "బీజేపీ పాలిత రాష్ట్రాల నుంచి మొత్తం 208 కంపెనీల భద్రతా సిబ్బందిని బిహార్ ఎన్నికల విధుల కోసం మోహరించారు. ఇలా ఎందుకు చేశారు? బిహార్?లో మోహరించిన పోలీసుల్లో ఏకంగా 68 శాతం మంది బిహార్ పాలిత రాష్ట్రాలకు చెందినవారే.

మేము వారిపై నిఘా ఉంచుతున్నాం. కేంద్ర హెూంమంత్రి అమిత్? షాతో సహా బయటి వ్యక్తులు బిహార్?ను నియంత్రించాలని అనుకుంటున్నారు. అయితే దీనిని బిహార్ ప్రజలు అనుమతించరు" అని తేజస్వి యాదవ్ అన్నారు.

మోదీ నెగిటివ్ రాజకీయాలు

తేజస్వి యాదవ్ ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీపై కూడా విమర్శలు గుప్పించారు. "మోదీ తన ఎన్నికల ప్రచార సమయంలో బిహార్?లోని నిరుద్యోగం, వలసలు వంటి సమస్యల గురించి మాట్లాడలేదు. కేవలం కుటిల రాజకీయాలు చేశారు. మరి ఈ రోజుల్లో మోదీ ఎలాంటి వెబ్ సిరీస్?లు చూస్తున్నారో నాకు తెలియదు. సామ్రాట్ చౌదరి, డాక్టర్ దిలీప్ జైసావల్?, మంగళ్? పాండేలపై ఉన్న అవినీతి ఆరోపణలపై ఆయన ఏమీ మాట్లాడలేదు. హులాస్? పాండే, ఆనంద్? మోహన్?, సునీల్? పాండే, మనోర్మ దేవీ లాంటి వారితో మోదీ వేదిక పంచుకున్నారు. వారేమైనా నిజాయితీపరులైన రాజకీయ నాయకులా కోట్లాది రూపాయల సృజన్ కుంభకోణంలో ప్రధాన నిందితుడైన విపిన్ శర్మను మోదీ పట్నాలో కలిశారు" అని తేజస్వి యాదవ్? విమర్శల వర్షం కురిపించారు.బిహార్ ఎన్నికల్లో విజయం సాధిస్తామని తేజస్వి యాదవ్ విశ్వాసం వ్యక్తం చేశారు. అంతేకాకుండా 'నవంబర్? 18న తాము ప్రమాణ స్వీకారం చేస్తామని అన్నారు. శాంతి భద్రతల విషయంలో రాజీపడేది లేదని, మహాగఠ్?బంధన్ బిహార్ ఎన్నికల్లో గెలిస్తే నేరస్థులు, మతతత్వ శక్తులు, అవినీతి పరులపై చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. బిహార్ లో 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఈనెల 6న 18 జిల్లాల పరిధిలోని 121 నియోజకవర్గాల్లో తొలిదశ పోలింగ్ జరిగింది. మిగిలిన 122 సీట్లకు ఈ నెల 11న రెండో దశ పోలింగ్? జరగనుంది. 14న బిహార్ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

## పెన్ పహాడ్ మండలం లో కాంగ్రెస్ నాయకుల పర్యటన



**సూర్యాపేట, నవంబర్ 11,(అఖండ బూమి న్యూస్):** పెన్ పహాడ్ మండలంలోని నాగులపాటి అన్నారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రియల్టర్ మండాది రమేష్ గౌడ్ నివాసంలో ఎల్లమ్మ పండుగ తో పాటు మండాది మల్లమ్మ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ లు పాల్గొన్నారు.వీరి వెంట పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు , కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ అవగాహన సభ

– హాజరైన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం సుజాతనగర్ మండలం నుండి ఇల్లందు క్రాస్ రోడ్ వరకు డ్రగ్స్ ఎవర్నేస్ సభను నిర్వహించడం జరిగింది. ఈ సభకు భద్రాద్రి కొత్తగూడెం ఎస్పి రోహిత్ రాజ్ హాజరై సుజాత నగర్ నుండి లక్ష్మీదేవిపల్లి, ఇల్లందు క్రాస్ రోడ్డు వరకు, జండా ఊపి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రోగ్రామ్ లో, బిఆర్ఎస్ పార్టీ మజీ మండల అధ్యక్షులు ఎండి హుస్సేన్,ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ తమ్మీ శెట్టి అశోక్ మాజి మండల ఉపాధ్యక్షులు బుద్ధి మధుసూదన్ రావు,మాజీ మండల ప్రధానకార్యదర్శి ప్రభాకర్,రాజమౌళి అన్వార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు





**భద్రాచలం నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.మండలంలోని 27 కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను మండల తహసిల్దార్ దనియాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా సంబంధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుపేద కుటుంబాలు వివాహాలు చేసుకొని ఇబ్బందులు పడకూడదని ముందస్తు ఆలోచనతో కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాలను అందజేయడం జరుగుతుంది.నియోజకవర్గ ప్రజలు పథకాలను వినియోగించుకోవాలని కోరారు. చెక్కులు అందుకున్న కుటుంబ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారికి పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు,మండల నాయకులు,కార్యకర్తలు,మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికతనికి చేసిన జిల్లా కలెక్టర్



**భూదాన్ పోచంపల్లి నవంబర్ 11. (అఖండభూమి న్యూస్):** బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ అనే భావన లేకుండా ఆయన విద్యార్థులతో కలిసి, తానుక విద్యార్థిగా భావించి, క్యూ లైన్ లో నిలుచొని, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. జిల్లా వ్యాప్తంగా నేడు అన్ని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆయన భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను పరిశీలించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేసిన విషయం సామాజిక మాధ్యమాలలో విస్తృత ప్రచారం చెందగా, పలువురు జిల్లా కలెక్టర్ పనితీరును కొనియాడారు...

## ఈనెల 17న చలో ఢిల్లీ ప్రోగ్రాంను విజయవంతం చేయండి



**గార్ల, నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** గార్ల లోని మండలంలోని బస్టాండ్ సెంటర్లో జరిగిన విలేకరుల సమావేశంలో గార్ల మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దూడపంగు శ్రీనివాసరావు మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కిరణ్ మాట్లాడుతూ... సుప్రీంకోర్టు జడ్జి సిజె గవాయి మీద జరిగిన దాడినీ ఖండిస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చలో ఢిల్లీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని గార్ల మండలంలోని దళితులందరూ విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి,జిల్లా కమిటీ సభ్యులు పుల్లూరు వెంకటేశ్వర్లు, గార్ల మండల కమిటీ సభ్యులు పెంటికిలాలు, మల్లెల సాయి,చుక్క వేణు, ఇమ్మడి సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 19న హైదరాబాదులో జరిగే చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి సభకు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలి

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పిలుపు....



**ఆలేరు నవంబర్ 11. (అఖండభూమి న్యూస్):** భారత విప్లవోద్యమ నిర్మాత, ప్రతిఘటన పోరాట ఉద్యమాల రూపశిల్పి, అమరజీవి చంద్ర పుల్లారెడ్డి 41 వ వర్ధంతిని పురస్కరించుకుని నవంబర్ 19న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జాతీయ కమిటీ నేతృత్వంలో నిర్వహించే బహిరంగ సభకు ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, ప్రగతిశీల శక్తులు, కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వే గేట్ సమీపంలో చంద్రపుల్లారెడ్డి వర్ధంతి సందర్భంగా ముద్రించిన గోడ ప్రజలను ఆయన పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు ప్రారంభిస్తున్న దోపిడీ విధానాలను తిప్పికొట్టేందుకు చంద్ర పుల్లారెడ్డి చూపిన మార్గంలో పయనించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఆర్ సీత, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్య, జిల్లా ఉపాధ్యక్షులు చీరబోయిన రాజయ్య, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు మారుచూడు సిద్దేశ్వర్, అఖిల భారత రైతు పులి సంఘం జిల్లా నాయకులు గడ్డం మంకయ్య, నాయకులు కళ్ళెపు చంద్రయ్య, పిన్నపురెడ్డి రాఘవరెడ్డి, చీరబోయిన కొమురయ్య, కోమ్మిడి గోపాల్ రెడ్డి, ఇక్కిరి బీరయ్య, తదితరులు పాల్గొన్నారు....

## జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా సాయి భోజన్

- గర్భిణులకు, బాలింతలకు, డయాలసిస్ పేషెంట్లకు అన్నదానం
- బెల్లంపల్లి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో కార్యక్రమం
- బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ

తెలంగాణ-మంచిర్యాల జిల్లా-బెల్లంపల్లి





**బెల్లంపల్లి నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్య దాతలు గుండారపు చక్రపాణి లలిత, వేణువంక సుమన్ శ్రీవిద్య, గొల్లపల్లి రమణ రాజన్న, కట్ల అశోక్, సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు . ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

**విద్యాధనం.. అన్నదానం గొప్పవి**

ఈ ప్రపంచంలో అన్నిటికన్నా గొప్పవి అన్నదానం. విద్యాధనమే అని బాయిజమ్మ సాయి సేవ ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి అన్నారు. భారతదేశ మొట్టమొదటి విద్యా శాఖ మంత్రి అబుల్ కలాం జయంతిని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా అన్నదానం చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఎవరూ దోచుకోలేని గొప్ప ధనం విద్య అని పేర్కొన్నారు. అన్నదానం చేయడం అనేది గొప్ప వరమని తెలిపారు.

**అన్నదానానికి చేయూతనిద్దాం**

ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ సూచించారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు, కాంపల్లి రాజేశ్వరి జేరిపోతుల చంద్రకళ సేవకులు పోతురాజుల తిరుపతి, బండి రాజేశం, ఆరేపల్లి నందు,ఆరెల్లి కుమార్, దాతలు తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని తెలిపారు...

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలి



**సూర్యాపేట, నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కనీస సౌకర్యాలు లేవని, పేదల వైద్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో స్పష్టం అవుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ములకలపల్లి రాములు, మట్టి పెల్లి సైదులు లు ఆరోపించారు. మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న 26 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, నాలుగు ఏరియా ఆసుపత్రుల లో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించి సర్వేలో వచ్చిన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కనీస మౌలిక సమస్యలు పరిష్కారం కావడం లేదు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చిన రోగులకు త్రాగునీరు, కూర్చోవటానికి కుర్చీలు లేవన్నారు. ఏ ఒక్క ఆసుపత్రిలో జనరేటర్ సౌకర్యం లేదన్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఎక్స్ రే లేకపోవడంతో ప్రైవేటు ఎక్స్ రే సెంటర్లకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవలసిన పరిస్థితి వస్తుందన్నారు. అనేక ఆసుపత్రులలో డాక్టర్, స్టాఫ్ నర్స్, ఫస్ట్ ఏఎన్ఎం, సెకండ్ ఏఎన్ఎం, అటెండర్, డేటా ఎంట్రీ ఆఫీసర్, ల్యాబ్, టెస్టులు వంటి సౌకర్యాలు లేవన్నారు. ప్రస్తుత పరిస్థితులలో అనేకమంది కిడ్నీ సమస్యతో దయాలసిస్ చేసుకోవడానికి ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తే దయాలసిస్ సెంటర్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశుభ్రంగా ఉండవలసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అశుభ్రంగా ఉన్నాయన్నారు. అనేక ప్రాథమిక, సబ్ సెంటర్, అర్బన్ హాస్పిటల్, ఏరియా హాస్పటల్లో పిచ్చి చెట్లు, చెత్త చెదారం, మురికి గుంటలు, పాములు, తేళ్లు, కోతులు ఉన్నాయన్నారు. అనేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు శిథిలావస్థలోకి చేరుకున్నాయని నూతనకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూలడానికిసిద్ధంగా ఉందన్నారు. మద్దిరాల మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు. సూర్యాపేట జిల్లాలోని మునగాల, మోతే, నేరేడుచర్ల, తిరుమలగిరి, అర్వపల్లి మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు గా అభివృద్ధిచేయాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కనీసం అన్ని రకాల మందులు దొరకటం లేదన్నారు. సరిపడా మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో లేకపోవడంతో డాక్టర్ బయట కి రాస్తున్నారని దీంతో పేదలు మందులు కొనుక్కోలేక మృత్యువాత పడుతున్నారని అన్నారు. మందుల కొరతను నివారించి అన్ని రకాల మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో దొరికేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కేవలం 6 బెడ్స్ మాత్రమే ఉన్నాయని, ప్రతి కేంద్రంలో 50 పడకలు ఏర్పాటుచేసి 24 గంటలకు వైద్యం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు జిల్లాలో అనేకమంది కుక్క, కోతి కాటుకు గురై ఉన్నారని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రేబిస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉండటం లేదన్నారు. ప్రభుత్వం తక్షణమే యుద్ధ ప్రాతిపదికన రేబిస్ వ్యాక్షిన్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 21 మంది కాంటిజెన్స్ వర్కర్స్ పనిచేస్తున్నారని వారికి గత ఏడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో దుర్భర జీవితం గడుపుతున్నారని, వారికి ప్రభుత్వం తక్షణమే వేతనం మంజూరు చేయాలన్నారు. అనేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది కలిసి సమావేశాలు చేసుకోవడానికి కనీసం మీటింగ్ హాల్ లేకపోవడంతో చెట్ల కింద సమావేశాలు చేసుకుంటున్నారని ప్రభుత్వం తక్షణమే అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మీటింగ్ హాల్ నిర్మాణానికై నిధులు మంజూరు చేయాలన్నారు. మునగాల మండల కేంద్రంలో గతంలో పోస్టుమార్టం కేంద్రం ఉండేదని ప్రస్తుతం మునగాలలో పోస్టుమార్టం కేంద్రం లేకపోవడంతో జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగి మృతి చెందినప్పుడు పోస్టుమార్టంకు కోదాడకు వెళ్ళవలసి వస్తుందన్నారు. ప్రభుత్వం తక్షణమే మునగాల మండల కేంద్రంలో పోస్టుమార్టం కేంద్రాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్వి నందాలాల్ పవర్ కు, డిఎంహెచ్ ఓ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పులుసు సత్యం, సోమపంగు జానయ్య, పోసనబోయిన హుస్సేన్, మిట్టపల్లి లక్ష్మి, గుంజ వెంకటేశ్వర్లు, కడెం కుమార్, పేరుమాండ్ల రాజారావు, అంజపల్లి లక్ష్మయ్య, కొండమీది రాములు, ఆరే రామకృష్ణారెడ్డి, బచ్చల కూర రాందాస్, దేవరకొండ యాదగిరి, బొప్పాని సులేమాన్, షేక్ జహంగీర్, ఇట్ట మల్ల స్టాలిన్, గుర్రం గోపాల్ రెడ్డి, కంచు గట్ల శ్రీనివాస్, షేక్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## రైతులు తెచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా కొనుగోలు చేయాలి



**సూర్యాపేట, నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** సరైన తేమశాతం తో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని జాప్యం చేయకుండా వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం ఆయన సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి మండలం తొండ, కోక్యా నాయక్ తండా,ఫణిగిరి లలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తొండ లో ఎఫ్ పి వో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ఆ కొనుగోలు కేంద్రానికి ట్యాగింగ్ చేసిన మిల్లు వివరాలు ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాత ముందు పంపించాలని ఇదివరకే చెప్పడం జరిగిందని, ధాన్యం తడిచినప్పటికి ఇబ్బంది లేకుంటే మిల్లులకు పంపించాలని , పౌరసరఫరాల అధికారులు మిల్లర్లతో మాట్లాడి ధాన్యం తీసుకునే విధంగా చర్చించాలన్నారు. అనంతరం ఇదే మండలం కోక్యానాయక్ తాండ లో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం డ్రైయర్ ను పరిశీలించారు. అంతేకాక రైతులతో మాట్లాడుతూ ఎంత దాన్యం తీసుకువచ్చారని? తేమశాతం ఎంత ఉందని? అడిగారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో నిర్వహిస్తున్న వివిధ రకాల రిజిస్టర్ లను పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని కుప్పలు వచ్చాయని? సీరియల్ నెంబర్ ప్రకారం ధాన్యం కొనుగోలు చేస్తున్నది ?లేనిది? తనిఖీ చేశారు. 57 మంది రైతులు దాన్యం తీసుకు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. కొనుగోలు కేంద్రానికి నియమించిన ఏఓ ,ఏఈఓ వివరాలను అడగడమే కాకుండా వారితో మాట్లాడారు. ధాన్యం తేమశాతాన్ని పరిశీలించి లారీలు, ఇతర సమస్యలు ఏమైనా ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. అంతేకాక ట్రక్ సీట్ వివరాలను అడిగారు. కేంద్రం ద్వారా ఇప్పటివరకు చేసిన చెల్లింపులు, తదితర వివరాలన్నింటిని కనుక్కున్నారు. ఫణిగిరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లింపులు చేయాలని, సరైన తేమశాతంతో కొనుగోలుకు ఎన్ని కుప్పలు సిద్ధంగా ఉన్నాయని? అడిగి తెలుసుకున్నారు. హమాలీ ఎంత తీసుకుంటున్నారని? ప్రశ్నించారు. టాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ,తూకం సరైన విధంగా ఉండేలా చూసుకోవాలని చెప్పారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి సరైన తేమ శాతం తో ధాన్యం వచ్చినట్లయితే జాప్యం చేయకుండా వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆదేశించారు . జిల్లా పౌర సరఫరాల అధికారి మోహన్ బాబు ,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాము,తిరుమలగిరి తహసిల్దార్ హరిప్రసాద్, తదితరులు ఉన్నారు.

## పిట్లం పోలీస్ స్టేషన్‌ను అకస్మాత్తుగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ





సిబ్బంది పనితీరును స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్ ..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మంగళవారం పిట్లం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మాత్తుగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది అందరితో మాట్లాడారు. వారి పనితీరును స్వయంగా పరిశీలించారు. స్టేషన్‌లోని రికార్డులు, లాక్అప్ రూమ్, మెన్ రెస్ట్ రూమ్, పార్కింగ్ ప్రదేశాలు, పరిసరాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. అదేవిధముగా విధి నిర్వహణ, ప్రజలతో మర్యాదపూర్వక, సేవాభావం గల వ్యవహార శైలి ఉండాలని ఎస్పీ సూచించారు.ఎస్పీ మాట్లాడుతూ. ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేయడం ప్రతి పోలీస్ సిబ్బంది బాధ్యత అని, విధుల్లో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డయల్%-%100 కాల్స్‌కు బ్లూ కోల్ట్స్ సిబ్బంది తక్షణ స్పందన ఇవ్వాలని, అత్యవసర సేవల్లో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచాలని సూచించారు. బ్లూ కోల్ట్, పెట్రోలింగ్ విధులను క్రమం తప్పకుండా నిర్వహించి దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా నిరోధించాలని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను తరచుగా చేపట్టి ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు.తదుపరి, సిబ్బంది వారికి కేటాయించిన గ్రామాలపై పూర్తి సమాచారం సేకరించి, ప్రజల్లో సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, బాల్య వివాహాలు, మూఢనమ్మకాలపై విస్తృత అవగాహన కల్పించాలని ఎస్పీ ఆదేశించారు. బాధితులకు తక్షణ న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో ఎటువంటి ఆలస్యం జరగకూడదని ఆదేశించారు. సిబ్బంది ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే వాటిని పై అధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డిఎస్పీ బి. విట్టల్ రెడ్డి, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపతయ్య, పిట్లం ఎస్సై పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ అధికారి ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొన్నారు. ముందుగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ మహిమూద్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు కరీం పాషా, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ యమ్ డి బాబాజీ కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ పట్టణ అధ్యక్షులు ఖాజా బక్స్,నయీమ్,ఖమల్, షరీఫ్భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్కే అలీమ్,ప్రధాన కార్యదర్శి ఎస్కే ఖాసీం పాషా మరియు మైనారిటీ కార్యకర్తల పాల్గొన్నారు.

అఖండ భూమి

బుధవారం 12-11-2025

# టాలీవుడ్ సినీ హీరో ధర్మేంద్ర కన్నుమూత....



**హైదరాబాద్ నవంబర్ 11. (అఖండభూమి న్యూస్):** భారత సినీ రంగానికి అపారమైన సేవలు అందించిన బాలీవుడ్ లెజెండర్, సినీ నటుడు ధర్మేంద్ర ఇకలేరు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ముంబైలోని బ్రీచ్ కాండి హాస్పటల్లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆయన వయసు 89 సంవత్సరాలు. గత కొన్ని రోజులుగా శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన చికిత్స కోసం హాస్పటల్లో చేరారు. వైద్యుల పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటున్న ఆయన ఆరోగ్యం ఆకస్మికంగా విషమించింది. చివరకు అన్ని ప్రయత్నాలు విఫలమై ఆయన మృతి చెందారు. ధర్మేంద్ర మరణ వార్తతో టాలీవుడ్ సినీ లోకం మొత్తం శోకసముద్రంలో మునిగిపోయింది. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ధర్మేంద్రను చివరిసారిగా చూసేందుకు పలువురు సినీ తారలు హాస్పిటల్కు చేరుకున్నారు. షారుక్ ఖాన్, సల్మాన్ ఖాన్, సన్నీ డియేల్, బాబి డియేల్, ఆయన భార్య హేమామాలిని, కుమార్తె ఆశ డియేల్, సహా పలువురు ప్రముఖులు సోమవారం రాత్రి హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. 1958లో దిల్లీ తేరా హమ్ బీ తేరే చిత్రంతో ఆరంగేతం చేసిన ధర్మేంద్ర శ్రీనివాస్ రెడ్డి తన కెరీర్ లో షోలే చుప్కే చుప్కే ధర్మవీర్, సీటా ఔర్ గీత, యాదోం కి బారాత్ వంటి ఎన్నో క్లాసిక్ సినిమాలతో అభిమానుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారు. వెండితెరపై తన పవర్ఫుల్ డైలాగ్ డెలివరీ, మాస్ అప్పిల్ అద్భుతమైన స్టైల్ తో ఆయనకు అభిమానులు ఈ మ్యాన్ ఆఫ్ బాలీవుడ్ అనే బిరుదును ప్రకటించారు. ఆయన మరణం టాలీవుడ్ చిత్రపరసమైతే కాకుండా భారతీయ సినీ పరిశ్రమకు తీరని లోటు అని మీ ప్రముఖులు, అభిమానులు సామాజిక మాధ్యమాలలో నివాళులు అర్పిస్తూ, చెప్పారు. ఒక యుగం ముగిసింది, ధర్మేంద్ర చిరునవ్వు ఎప్పటికీ మనకు గుర్తుండిపోతుంది అని వ్యాఖ్యానించారు. ధర్మేంద్ర నటించిన తాజా చిత్రం ఇక్కిస్ విడుదలకు సిద్ధం అవుతుంది. ఇది పరమవీరచక్ర గ్రహీత లెఫ్టినెంట్ అరుణ్ లెతర్ పాల్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన చిత్రం. ఇందులో ధర్మేంద్ర హీరో తండ్రి పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న విడుదల కానుంది. మరోవైపు డిసెంబర్ 8న తన 9వ పుట్టినరోజు జరుపుకుంటున్న ధర్మేంద్ర ఇలా కన్నుమూయడంతో ఆయన అభిమానులు శోక సముద్రంలో మునిగిపోయారు.....

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన క్యామ







**మంచాల నవంబర్ 11.(అఖండభూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మంచాల మండలంలోని చెన్నారెడ్డి గూడెం గ్రామ మాజీ సర్పంచ్ మావిళ్ల బాలమణి వెంకటేష్ ల మాతృ మూర్తి మావిళ్ల దానమ్మ మరణించిన విషయం తెలుసుకున్న కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి క్యామ మల్లేశం హుటాహుటిన మృతువాది నివాసానికి వెళ్లి, పార్థివ దేహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మృతురాలి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు..

# బస్వాపూర్ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి కొరకు 500 కోట్ల నిధులను విడుదల చేయాలి









## నిర్వాహ సతులకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించాలి....

## బస్వాపూర్ ప్రాజెక్టు పనులను పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి మానుకోవాలి....

## సిపిఎం జాతీయ నాయకులు వీరయ్య....

**భువనగిరి నవంబర్ 11. (అఖండభూమి న్యూస్):** నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతిపాదన పెట్టిన బస్వాపూర్ ప్రాజెక్టు నిర్మాణ పనులను గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రారంభించి, తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నేటికీ ప్రాజెక్టును పూర్తి చేయడంలో పాలకుల అలసత్వానికి నిదర్శనం అని సిపిఎం జాతీయ నాయకులు యస్ వీరయ్య అన్నారు. మంగళవారం నాడు బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం పూర్తి కొరకు వెంటనే 500 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసి, నిర్వాహశతులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ, సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బస్వాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్టు పనులను, రిజర్వాయర్లో భూములు, గ్రామాలు కోల్పోతున్న బస్వాపురం రైతులతో పాటు లప్ప నాయక్ తండ, తిమ్మాపురం, చౌక్ల నాయక్ తండ నిర్వాహ చిత్రతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టును పూర్తి చేయడంలో గత, నేటి పాలకులు పూర్తిస్థాయిలో వైఫల్యం చెందారని ఆరోపించారు. మొదటినుండి సిపిఎం పార్టీ రాష్ట్రంలో చిన్న చిన్న ప్రాజెక్టులు తక్కువ ఖర్చుతో పూర్తి చేయాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి పలుమార్లు సూచించిన పట్టించుకోలేదని అన్నారు. అనేక ప్రాజెక్టులను అసంపూర్తిగా వదిలేసి గద్దె దిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చిన్న ప్రాజెక్టుల విషయంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ తరహాలోనే అడుగులు వేస్తుందని ఆరోపించారు. కేవలం 500 కోట్ల రూపాయల కేటాయిస్తే బస్వాపురం ప్రాజెక్టు పూర్తయి వేలాది ఎకరాలు సాగులోకి వస్తుందని తెలిపారు. దాంతో రైతులకు, వ్యవసాయ కూలీలకు, వృత్తిదారులకు నిరంతరం ఉపాధి దొరుకుతుందని అన్నారు. బస్వాపురం ప్రాజెక్టు పూర్తిస్థాయి నిర్మాణం కోసం, నిర్వాహసితుల సమస్యల పరిష్కారం కోసం ఈ ప్రాంత ఎమ్మెల్యేలు, ఎంపీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఒక ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టును మరొక ప్రభుత్వం పూర్తి చేయడంలో విముఖత వ్యక్తం చేస్తున్నాయని చెప్పారు. బస్వాపురం ప్రాజెక్టు 2009 సంవత్సరంలో నాటి వైయస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేయగా, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 90% ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిందని అధికారులు చెబుతున్న ఎందుకు నిర్వాహశతులకు పూర్తిస్థాయి నష్టపరిహారం, రైతులకు సాగునీరు అందించడం లేదని ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే మూసీ నది కాలుష్యం నుండి ఈ ప్రాంతం కొంతవరకు ఉపశమనం పొందవచ్చునని ఆశ భావం వ్యక్తం చేశారు. నిర్వాహసిత గ్రామమైన చోప్రా నాయక్ తండాకు సంబంధించి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం ఇవ్వలేదని స్పష్టం చేశారు. సుమారు 16 సంవత్సరాల నుండి ప్రాజెక్టు పనులు ప్రారంభమైన ఇంతవరకు ఎందుకు నిధులు కేటాయించలేదని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని, అధికారులను ప్రశ్నించారు. తప్పురా గ్రామంలో భూ నిర్వాహసితులు భూములు అమ్ముకోలేక, అప్పులు కట్టలేక, తమ పిల్లల పెళ్లిళ్లు చేయలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ క్షేత్రస్థాయి పరిశీలనలో నిర్వహితుల సమస్యలు అనేకం తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. ప్రభుత్వ భూమి మార్కెట్ విలువ వేరు, రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం రైతులు చాలా నష్టపోతున్నారని, అయినప్పటికీ ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వడంలో సంవత్సరాల తరబడి ఉండడంతో రైతులు పడుతున్న అనేక ఇబ్బందులను ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఫోను బిజీ వచ్చింది 2013 భూ సేకరణ చట్ట ప్రకారం భూమికి భూమికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూ నిర్వాహతకు ఇండ్లు, ఇండ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లలో అవకాశం కల్పించి, బాధితులను ఆదుకోవాలని అన్నారు. భూ నిర్వాహసితుల సమస్యల పరిష్కారం కోసం తక్షణమే చర్యలు తీసుకోకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ గతంలో భూ నిర్వాసితుల పక్షాన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించామని గుర్తు చేశారు. వెంటనే ప్రభుత్వం నిర్వాసితులకు చెల్లించాల్సిన డబ్బులను చెల్లించి, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులతో పాటు భూమి మీద ఆధారపడిన వ్యవసాయ కార్మికులకు, వృత్తిదారులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రాజెక్టు నిర్మాణం కోసం, నిర్వహసితుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి, చర్యలు తీసుకోకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దయ్యాల నరసింహ, సిర్పంగి స్వామి, మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, మద్దేపురం రాజు, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండ అశోక్, అన్నంపట్ల కృష్ణ, కొండమడుగు నాగమణి, శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, మండల, పట్టణ నాయకులు మద్యపురం బాల నరసింహ, మొట ఎల్లయ్య, కొండాపురం యాదగిరి, లక్ష్మీ నరసయ్య, కల్లూరి నాగమణి, వల్దాస్ అంజయ్య, ప్రజా సంఘాల నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, వడ్డెబోయిన వెంకటేష్, దయ్యాల మల్లేశం, మాటూరి కవిత, నరాల చంద్రయ్య, ఎండి బాబు, వేముల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు....

# నేలకొరిగిన సాహితీ శిఖరం



**నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** మాయమవుతున్నాడమ్మాజి మనీషన్నవాడు అంటూ నేటి సమాజ దుస్థితి తెలిపిన నవోదయుడుజి మనిషి బతుకు చుట్టూ ఉన్న చీకటిని తన గొంతునుంచి ఆశువుగా వల్లె వేసి పాట రూపంలో పాడిన చైతన్య కారుడు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని రచించి పాడిన తెలంగాణా ఉద్యమ సూర్యుడు తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకమై వెలుగు రేఖలను నింపిన ఉదయతేజుడు తన గెయాలతో జన హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయిన పాటసారి చదువు కుంటెనే కవిత్వం కాదు చదువుకు కవిత్వానికి సంబంధము లేదు అని తెలిపిన బాటసారి మా అందే ఎల్లయ్య మా అందరి గుండెల్లో నీవయ్య ఆ మహానుభావుని ఆత్మ శాంతించాలని అక్షర అశ్రునయనాలతో నివాళిరచన మంజుల పత్తిపాటిమాజీ డైరెక్టర్ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రం చరవాణి 9347042218

# కవిగా ప్రజల హృదయాలలో చిరంజీవిగా జీవిస్తారు...



**హైదరాబాద్ నవంబర్ 11.(అఖండభూమి న్యూస్):** ఒక సాధారణ వ్యక్తిలా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం నాడు ప్రముఖ కవి అందెశ్రీ పాడెను మోసి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. ఇప్పటివరకు పాడేన మోసిన ముఖ్యమంత్రిని మనం ఎప్పుడూ చూడలేదు. గత ప్రభుత్వాల అధినేతలు రాజ్యాంతపురాలలో ఉండి, శ్రద్ధాంజలి సందేశాలను పంపిన వారే కానీ, ఇలా కవి అంతిమయాత్రలో పాల్గొన్నవారు లేరు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఫోటో కాల్ ను ప్రక్కన పెట్టి, మట్టిలో కలిసి మాయమైపోతున్న అందెశ్రీ పార్థివ శరీరం పక్కన నిలవడం, చివరిసారిగా, దింపుడు కళ్లెం దగ్గర చెవిలో పిలవడం, నోట్లో పాలు పోయడం అతనికి అందెశ్రీ పట్ల ఉన్న అభిమానానికి, ప్రేమకు నిదర్శనం. రాజకీయాలు, ద్వేషాలు వదిలి, ప్రజల నయనాలతో ఈ దృశ్యాన్ని వీక్షిస్తున్న మనందరికీ తెలిసిందే. ఒక కవిగా అందెశ్రీకి ఇంతకన్న ఏమి ఇవ్వగలం....

## డ్రోన్ కెమెరాలతో ప్రతిష్టమైన

# నిఘా ఏర్పాటు చేసిన యంత్రాంగం



**హైదరాబాద్ నవంబర్ 11. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ఉప ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు దేశంలోనే తొలిసారిగా పోలింగ్ కేంద్రాల డ్రోన్ కెమెరాలతో అధికారులు నిఘా చర్యలు చేపట్టారు. మొత్తం 139 ప్రాంతాలలో పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఒక్కోచోట ఒక్కో డ్రోన్ తో నిరంతర నిగా ఉంటుందని అధికారులు చెప్పారు. పోలింగ్ కేంద్రాల లోపల వెబ్ కాస్టింగ్ ద్వారా, బయట పరిసరాలను డ్రోన్లతో రికార్డు చేస్తామని అధికారులు తెలిపారు. వాటన్నింటినీ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కేంద్ర కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేసి, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని అన్నారు....

# అందెశ్రీ పాడే మోసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నవంబర్ 11. (అఖండభూమి న్యూస్):** ప్రముఖ కవి అంద శ్రీ మరణం కవిత లోకంతో పాటు తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు అందెశ్రీ అంతిమ యాత్రలో పాల్గొన్న ఆయన అందెశ్రీ పాడెను మోశారు. ఈ సందర్భంగా ఆయన భావోద్వేగానికి లోనై మాట్లాడుతూ సమాజానికి ఎంతో మేలు చేసే రచనలు చేసిన అందెశ్రీ, తన కలం ద్వారా సమాజం మార్పు కోసం నిరంతరం కృషిచేసి, ప్రజలలో చైతన్యం రగిలించారని అన్నారు. అందెశ్రీ లాంటి ప్రజాకవి మరణం బాధాకరమని అన్నారు. ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అందెశ్రీ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# వివాహ విందులో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి తిరుమల్ గౌడ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** దోమకొండ మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కుమారుడు భూపాల్ విజయనంద్ పెళ్లి రిసెప్షన్ ల వివాహ విందులో మంగళవారం దోమకొండ మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల్ గౌడ్ పాల్గొన్నారు. మాచారెడ్డి మండలం చుక్కాపూర్ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ ఆవరణలో నిర్వహించిన విందు కార్యక్రమంలో నూతన వధూవరులకు ఆశీర్వదించారు. కార్యక్రమంలో అబ్రబోయిన రాజేందర్ ,సీతారాం మధు, సీనియర్ జర్నలిస్ట్ పిన్నం రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# 78 వ సారి రక్తదానం చేసిన డాక్టర్ బాలు

## సకాలంలో గర్భిణీ స్త్రీ కి ఓ పాజిటివ్ రక్తం అందజేత..

## రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలు రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణి స్త్రీకి ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో ఐవిఎఫ్ సేవా రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు 78 వ సారి కే బి సి రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007వ సంవత్సరంలో ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేసి ఉద్దేశంతో కామారెడ్డి రక్తదాతల సమూహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటివరకు 25వేల యూనిట్లపైగా రక్తాన్ని సేకరించడం జరిగిందని,ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి రక్తాన్ని అందజేయడం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తాన్ని అందజేయాలని ఉద్దేశంతో 2023 వ సంవత్సరం నుండి మెగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ 4,500 యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించడం జరిగిందని అన్నారు. రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి రక్తదానానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్, ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నమ్మను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**ఆలేరు నవంబర్ 11. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రానికి చెందిన తూర్పాటి అన్నమ్మ ఇటీవల వట్టికోట అల్వార్ స్వామి జయంతిని పురస్కరించుకొని ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో నిర్వహించిన కవిత పోటీలలో ఉత్తమ కవిత, రచనకు ఎంపికైన సందర్భంగా ఆదివారం తెలంగాణ సాహితీ పురస్కారాన్ని అందుకున్న విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంగళవారం నాడు కాంగ్రెస్ నాయకుల ద్వారా అన్నమ్మను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాలతో సన్మానించారు. అన్నమ్మ కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఎంఏ తెలుగు చదువుతూ కవిత, రచనలలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ, ఆలేరు పట్టణానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావడానికి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, నాయకులు చింతకింది రామానుజన్, జూకంటి సంపత్, కలకుంట్ల లోకేష్, మోతే తిరుపతి, వానరాశి మార్క్, గడ్డమీది సాయినాథ్, పాము శివ, అన్నమ్మ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# అన్ని సర్వేలు కాంగ్రెస్కే ఓటు....

**హైదరాబాద్ నవంబర్ 11. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి మంగళవారం నాడు జరిగిన ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం ఖాయం అని అన్ని సర్వేలు తెలిపాయి. ఉత్కంఠ రేపిన జూబ్లీహిల్స్ ఉపయోగ పార్టీకే విజయ అవకాశాలు మెండుగా ఉన్నాయని ఎగ్జిట్ పోల్స్ స్పష్టం చేశాయి. మంగళవారం సాయంత్రం 6 గంటల వరకు జరిగిన ఓటింగ్ సరళిని అంచనా వేసిన సర్వే నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధిస్తారని ఏకపక్షంగా ప్రకటించాయి. అధికార పార్టీ అభ్యర్థి గెలిస్తేనే నియోజకవర్గానికి నిధులు అందుతాయని, అభివృద్ధి పథకాలు అమలు చేస్తారని మెజార్టీ ఓటర్లు నిర్ణయం తీసుకోవడంతో కాంగ్రెస్కు విజయం ఖాయం అవుతుందని పేర్కొన్నాయి. ప్రధాన పోటీ ముందుగా ఊహించినట్లుగానే కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్యనే జరిగింది. ముక్కోనపు పోటీలో బిజెపి చాలా వెనుకబడిపోయింది. ఈనెల 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. అప్పటివరకు అభ్యర్థుల భవితవ్యం ఈఎంలలో నిక్షిప్తమై ఉంది. ప్రముఖ సర్వే సంస్థల అంచనాలు ఇలా ఉన్నాయి. చాణక్య స్టాటజీస్ కాంగ్రెస్కు 46%, బిఆర్ఎస్కు 43%, పీపుల్స్ పల్స్ కాంగ్రెస్కు 48 శాతం, బిఆర్ఎస్కు 41 శాతం, స్మార్ట్ ఫోల్ కాంగ్రెస్కు 48,2 శాతం, బి ఆర్ ఎస్ కు 42.1%, నాగన్న సర్వే కాంగ్రెస్ 47%, బిఆర్ఎస్ 41 శాతం, హెచ్ఎంఆర్ సర్వే కాంగ్రెస్కు 48.3%, బిఆర్ఎస్ కు 43,18 శాతం రానున్నట్లు ప్రకటించాయి....

# కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై కేసు నమోదు చేసిన పోలీసులు



**హైదరాబాద్ నవంబర్ 11. (అఖండభూమి న్యూస్):** హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి మంగళవారం నాడు జరిగిన ఉప ఎన్నిక నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాస్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయకులపై మధుర నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు...

అఖండ భూమి



## పేదరిక నిర్మూలన కోసం చిత్తశుద్ధితో పనిచేయాలి

మహిళల ఆర్థిక అభివృద్ధే మనందరి లక్ష్యం....







**ఆత్మకూర్ ఎం నవంబర్ 11. (అఖండభూమి న్యూస్):** పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తున్న పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థల లక్ష్యం అని ఏటీఎం జి నరసింహా, జిల్లా సమాఖ్య కార్యదర్శి, మండల సమాఖ్య అధ్యక్షురాలు రచ్చ పల్లవిలు అన్నారు. సోమవారం నుండి యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో నిర్వహిస్తున్న మండల సమాఖ్య ప్రత్యేక శిక్షణ తరగతులు మంగళవారం నాటికి రెండవ రోజు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మండల సమాఖ్య, గ్రామ సమస్యలు సమావేశాలు నిర్వహించుకునే విధానంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల హార్దిక అభివృద్దే ధ్యేయంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిసిలు హరిబాబు, కొమురయ్య, ఏమ సిఆర్పిలు రేణుక, వాణి, మండల సమాఖ్య సిఓ నల్ల చంద్ర స్వామి, అకౌంటెంట్ యాస మానస, తదితరులు పాల్గొన్నారు....

## ఈ రేషన్ షాపుకు డీలర్ పేరు ఫోన్ నెంబర్ షాప్ నెంబర్ రాశారోచ్

-అఖండ భూమి ఎఫెక్ట్..

-ఈనెల 10న ఈ రేషన్ షాపు ఎవరిదో చెప్పుకోండి కథనం..

-బెదిరింపులకు పాల్పడుతున్న నర్సింలు..

-రేషన్ షాపుకు నర్సింలుకు సంబంధం ఏంటి..?




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మండలం గోవింద్ పెట్ లో భీంగల్ వెళ్లే మార్గంలో రోడ్డుపై ఉన్న రేషన్ షాప్ కు డీలర్ పేరు, ఫోన్ నెంబర్, రేషన్ షాప్ నంబర్ లేకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నాడని, అధికారులు తనిఖీకి వెళితే ఎవరికి ఫోన్ చేయాలి అనే శీర్షిక సోమవారం అఖండ భూమి దినపత్రికలో రావడంతో హుటా హుటిన రేషన్ షాపు నిర్వాహకులు డీలర్ పేరు, ఫోన్ నెంబర్, షాపు నెంబర్ లను గోడపై రాసి పెట్టారు. షాపుకు ఎలాంటి సంబంధం లేకున్నా నర్సింలు అనే వ్యక్తి షాపుకు డీలర్ పేరు ఫోన్ నెంబర్ షాప్ నెంబర్ రాసిపెట్టిన గాని వార్త ఎలా రాశావని జర్నలిస్టుకు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్నాడు. పత్రికలో వచ్చిన తర్వాత గోడపై రాసి పెట్టారని చెప్పిన వినిపించుకోకుండా ప్రెస్ క్లబ్ భవనానికి వచ్చి ప్రెస్ మీట్ పెట్టి పదిమందిలో నిరూపిస్తానని చెప్పడం గమనార్హం. సరుకులు పంపిణీ రేషన్ డీలర్ శిరీష మాత్రమే చేయాలి. నిబంధనలకు విరుద్ధంగా ఇతరులు కూర్చుండి సరుకులను పంపిణీ చేస్తున్నారు. ఈ విషయంపై అధికారులు చర్యలు తీసుకోవాలని, లేదా రేషన్ డీలర్ లైసెన్స్ రద్దు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## శాశ్వత పరిష్కారం కోసం కృషి చేసిన ప్రభుత్వ విప్...



ఎమ్మెల్యే సేవలను కొనియాడిన ప్రజలు....

**ఆలేరు నవంబర్ 11. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని అండర్ పాస్ బ్రిడ్జి కిరువైపుల గల రోడ్డు గుంతల మయమై ప్రయాణికులకు ఇబ్బందిగా మారిన విషయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బ్రిడ్జికి ఇరువైపులా సిసి రోడ్డు నిర్మాణం చేసే శాశ్వతం పరిష్కారం కోసం కృషి చేయడం అభినందనీయమని పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు పాము అనిత అన్నారు. మంగళవారం నాడు అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ సిసి రోడ్డు నిర్మాణం కోసం అదనంగా 30 లక్షల నిధులను ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి మంజూరు చేసిన ఎమ్మెల్యేకు ఆమె ఆలేరు ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.....


## అందెశ్రీ అంతిమయాత్రలో పాల్గొన్న హరినాథ్




**ఆలేరు నవంబర్ 11. (అఖండభూమి న్యూస్):** ప్రముఖ కవి అందెశ్రీ అంతిమయాత్ర మంగళవారం నాడు జరిగింది. ఈ అంతిమయాత్రలో యాదాద్రి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కొలుపుల హరినాథ్ పాల్గొని అందెశ్రీకి నివాళులు అర్పించారు....

## తాండూర్ ఐబిలో నాకా బంది

విస్తృతంగా వాహనాల తనిఖీలు.





**బెల్లంపల్లి నవంబర్ 11(అఖండ భూమి న్యూస్ ):** రామగుండం కమీషనర్ అఫ్ పోలీసులు సీపీ.అంబార్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు,అలాగే మంచిర్యాల డిసిపి భాస్కర్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ పర్యవేక్షణలో తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్యతో పాటుగా మంగళవారం రాత్రి తాండూర్ పోలీస్ స్టేషన్ యస్.ఐ.కిరణ్ కుమార్ వారి సిబ్బంది కలిసి ఐబి అండర్ బ్రిడ్జి సమీపంలో వాహనాల తనికి కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా సిఐ దేవయ్య మాట్లాడుతూ..రోడ్డు ప్రమాద నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ప్రయాణాలు చేసేప్పుడు మద్యం తాగి వాహనాలు నడపవద్దని, రాంగ్ రూట్ లో వెళ్లకుండా,త్రిబుల్ డ్రైవింగ్,మొబైల్ మాట్లాడుతూ...డ్రైవింగ్ చేయడం లాంటివి చేయవద్దని సూచించారు,అలాగే రోడ్డు ప్రమాదలకు గురికాకుండా వాహనదారులు తప్పనిసరిగా పాటించవలసిన ట్రాఫిక్ నియమాల కోసం వివరించినారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎట్టి పరిస్థితుల్లో మోటార్ బైక్ పై ముగ్గురు వెళ్లరాదని ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని,నాలుగు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని,భారీ వాహనాలు నడిపేవారు వేగాన్ని నియంత్రించి జాగ్రత్తగా నడపాలని కోరారు.ఏ వాహనదారుడైన మద్యం సేవించి వాహనాన్ని నడపరాదన్నారు .తనిఖీ సమయంలో వాహనానికి సంబంధించిన పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని లేని ఎడల వారికి జరిమానా విధించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో ఏఎస్సై లు,హెడ్ కానిస్టేబుల్ లు, కానిస్టేబుల్ లు తదితరులు ఉన్నారు...



## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, సకాలంలో పూర్తి చేయాలి

రైస్ మిల్లుల కొర్రీలు పెట్టి, కోతలు విధించి

రైతాంగాన్ని నష్టపరచవద్దు....

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల....



**రామన్నపేట నవంబర్ 11. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, రైతుల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల వెంకయ్య ప్రభుత్వాన్ని, అధికార యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు సిపిఎం కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశానికి బల్గూరి అంజయ్య అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రైతాంగం ఆరుగాలం కష్టపడి పండించిన పంటను రైసు మిల్లర్ల దోపిడీ నుండి అరికట్టాలని కోరారు. మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గత నెల రోజులకు పైగా ధాన్యం తీసుకువచ్చి, కొనుగోలు కాక, వాతావరణం సహకరించక రైతంగం అనేక ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు అనేకమంది రైతుల ధాన్యం కొట్టుకుపోగా, తడిసి మొలకెత్తిందని వివరించారు. అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన రైతాంగం ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చిన ప్రభుత్వం, అధికార యంత్రాంగం కాలయాపన చేయడంతో రైతులు తార్పిన్లు, కూలీల ఖర్చు మీద పడడంతో రైతాంగంపై మరింత ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. లారీలు, గోనెసంచులు, హమలీల కుర్చ లేకుండా వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైస్ మిల్లుల యాజమాన్యాలు కొర్రీలు పెడుతూ, కోత విధించడంతో రైతులకు ఏమి గిట్టుబాటు కాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, రైస్ మిల్లు యాజమాన్యాలతో కుమ్మక్కై రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని స్పష్టం చేశారు. వెంటనే కొనుగోలు ప్రక్రియను పూర్తి చేసి, రైతుల ఖాతాలలో నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహాచారి, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, జంపాల అండాలు, రైతు సంఘం మండల అధ్యక్షుడు గన్నెబోయిన విజయ్ భాస్కర్, తాజా మాజీ వైస్ ఎంపీపీ నాగాటి ఉపేందర్, నాయకులు గోరిగే సోములు, భావండ్లపల్లి బాలరాజు వేముల సైదులు, ఆవనగంటి నగేష్, శాఖా కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, శానగొండ వెంకటేశ్వర్లు, గుండాల ప్రసాదు, గంగాదేవి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు....

## తెలంగాణ రాష్ట్ర గీతం సృష్టి కర్త సిని రచయిత అందెశ్రీకి ఘన నివాళి









**బెల్లంపల్లి నవంబర్ 11(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక తిలక్ స్టేడియం నుండి కాంటా చౌరస్తా ఏరియా వరకు తెలంగాణ జానపద కళాకారుల సంఘం అలాగే ప్రజా సంఘాలు మేధావులు రచయితలు తదితరుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత డాక్టర్ అందెశ్రీ గారికి క్రొవ్వత్తులతో ర్యాలీ నిర్వహించి కళాకారుల ఆటపాటలతో నివాళు లర్పించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమాండ్ల మధుకర్ బెల్లంపల్లి పట్టణ అధ్యకుడు జంజీరాల దినేష్ కుమార్, బెల్లంపల్లి కళాకారులు సీనియర్ కళాకారులు బొంకూరి రామచందర్ మిట్టపల్లి మల్లేష్,తోటపల్లి రాజేష్,జంగిలి బాలకృష్ణ,ఎండి.జానీ బాయ్,మినుముల రాయమల్లు,తెలంగాణ ఉద్యమకారులు రమాదేవి రచయిత తెలంగాణ ఉద్యమకారులు బంక రమేష్,పోలు శ్రీనివాస్,ఏల్తూరి శంకర్,డోలి సుకుమార్,గొడిసెల శ్రీహరి పూలే పెరియార్ ఆలోచనా వేదిక అధ్యక్షుడు, దుబాపసి రవి ఉపాధ్యక్షుడు, మిట్టపల్లి ప్రవీణ్,భరత్ రుషి,మిట్టపల్లి మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు...

## సమాచార హక్కు చైతన్య వేదిక మునుగోడు డివిజన్ అధ్యక్షుడిగా లింగోజు కిరణ్ కుమార్..!!



**చండూరు నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** చండూరు పట్టణానికి చెందిన లింగోజు కిరణ్ కుమార్ సమాచార హక్కు చైతన్య వేదిక మునుగోడు డివిజన్ అధ్యక్షుడిగా సోమవారం నియమించడం జరిగింది ఈ సందర్భంగా లింగోజు కిరణ్ మాట్లాడుతూ తన మీద అభిమానంతో ఈ బాధ్యతను అప్పగించిన సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకటరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రజాహితం కోసం సమాచార హక్కు చట్టం అమలుపట్ల చిత్తశుద్ధితో కృషి చేయడంతో పాటు ప్రజాసేవ కార్యక్రమాల్లో తన వంతు కృషి చేస్తానని తెలిపారు...

## హాకా వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన నాంపల్లి తాసిల్దార్ దేవ సింగ్, హాకా సెంటర్ ఇంచార్జ్ డాక్టర్ జి ఇందిర..!!!



**నాంపల్లి మండలం నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** నాంపల్లి మండల కేంద్రంలోని పెద్దాపురం ఉప్పరిగూడెం గ్రామంలో హాకా వరి సన్నాలు ధాన్యం, వరి దొడ్డు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాంపల్లి తాసిల్దార్ దేవ సింగ్, హాకా వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ డాక్టర్ గాలెంక ఇందిర కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ రైతులు కల్లాలలోనే వరి ధాన్యం ఆరబెట్టుకుని పేల్లలు తాలు లేకుండా ధాన్యాన్ని సెంటర్ కు తీసుకురావాలన్నారు. నాంపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి బండారు శివ, కోటేష్ మానిటరింగ్ ఆఫీసర్ వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏ గ్రేడ్ రకం ధర రూపాయలు 2389,సాధారణ రకం 2369, రైతులు పండించిన సన్నధాన్యానికి ప్రోత్సాహకంగా క్వింటాలుకు రూపాయలు 500 బోనస్ ప్రకటించడం జరిగింది అని తెలిపారు, ఈ కార్యక్రమంలో , లారీ యూనియన్ అసోసియేషన్ రాజలింగం, ఏ ఈ ఓ జగన్, డాక్టర్ జి విజయ్ కుమార్ భవాని, జి వసుంధర, బుచపమ్మ,వెంకటమ్మ, వసంత, వసుమతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పిహెచ్ఎస్ ఉర్దూ లో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు



**యర్రగొండపాలెం నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని జడ్ పి హెచ్ యస్ ఉర్దూ పాఠశాలలో హెచ్ఎం డీజే ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ ముఖ్య అతిథిగా హాజరై"జాతీయ విద్యా దినోత్సవం " ప్రత్యేకత గురించి మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ వివిధ భాషలలో ప్రావీణ్యం కలవారనీ స్వాతంత్ర్య సమరయోధులనీ కొనియాడారు. మొహియుద్దీన్ అహ్మద్ ఆయన అసలు పేరనీ , అబుల్ కలాం ఆయన బిరుదనీ , ఆజాద్ అనేది ఆయన కలం పేరనీ చివరకు అబుల్ కలాం ఆజాద్ గా ప్రఖ్యాతిగాంచారన్నారు. సహాయనిరాకరణోద్యమం ఉప్పుసత్యాగ్రహ కార్యక్రమంలో గాంధీజీ తో కలసి జైలుజీవితం అనుభవించారనీ యువతరానికి స్ఫూర్తి నింపారన్నారు.భారత దేశంలో ప్రథమ విద్యాశాఖా మంత్రిగా చేరి , సుమారు 11సంవత్సరాలు విద్యామంత్రిగా సేవలు అందించి విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు చేశారనీ ఆయన సేవలు కొనియాడారు.ఆయన జన్మ దినం సందర్భంగా భారత ప్రభుత్వం జాతీయ విద్యాదినోత్సవంజరుపుకుంటున్నదనీ విద్యార్థులు చక్కని క్రమశిక్షణతో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. యంఇఓ మల్లూనాయక్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఇలాంటి జాతీయనాయకుల గురించి అవగాహన పెంపొందించుకోవాలనీ , విద్యావ్యవస్థలో మార్పులను ఆకళింపు చేసుకుని చదువుకోవాలని , విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు డిజెవీ ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ విద్యా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.పాఠశాల ఆవరణంలో గల ఫిజియోథెరపీ కేంద్రాన్ని యంఇఓలు సందర్శించి విద్యార్థులకు కొన్ని సూచనలు చేసి సంతృప్తి వ్యక్తంచేశారు. ఫిజియోథెరపీ సేవలు ఉపయోగించుకోవలన్నారు. అనంతరం పాఠశాలలో జరిగే ఎస్ ఏ 1 పరీక్షలు,మధ్యాహ్నభోజన పథకం పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు.అంతకు ముందు భాగంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. జాతీయవిద్యా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలో విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.కార్యక్రమంలో యంఇఓలతో పాటు హెచ్ యం లు నాగరాణి,ప్రసాద్,ఫిజియోథెరపీ అంకారావు,ఉపాధ్యాయులు రఫీ, యోగయ్య నాయక్,చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## కార్తికేయుని ఆలయంలో తీర్థ కావిడి ఉత్సవం





మేళ తాళాలు కలశాలతో గ్రామోత్సవం

విశేషంగా పాల్గొన్న మహిళలు

**శంఖవరం నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని కత్తిపూడిలో వేంచేసియున్న స్వయంభు శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో తీర్థ కావిడి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు, స్వాములు, ప్రజలు పెద్ద సంఖ్యలో స్వామి వారి వెంట రాగా భక్తి పారవశ్యంతో కార్తికేయని నామ నామస్మరణతో తీర్థ కావిడి ఉత్సవాన్ని భక్త జనరంజకంగా ఘనంగా నిర్వహించారు. కత్తిపూడిలో వేంచేసి ఉన్న స్వయంభువు శ్రీవల్లీ, దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం స్థానిక సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మాలదారులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ద్వారపూడికి చెందిన వాసు గురుస్వామి సుబ్రహ్మణ్యేశ్వర మాలధారులు ఆలయంలో పూజా కార్యక్రమాలను కత్తిపూడి కి చెందిన బర్ల అప్పారావు పవన్ కుమార్ బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా పంచామృత అభిషేకం గావించి షణ్ముఖి అష్టోత్తర పూజ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వాములు తీర్థ కావిళ్ళతోను, పెండ్లి కాని యువతులు కలశ పూజా పాత్రలతోను, సంతాన లేమితో ఉన్న మహిళలు కుజ బిందెలతోను తీర్థాలను వెంట బెట్టుకుని తీర్థ కావిడి యాత్రను అనుసరించారు. మేళ, తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గ్రామ వీధుల్లో నృత్యాలు చేసుకుంటూ సుబ్రహ్మణ్య నామాన్ని స్మరిస్తూ తీర్థ కావిడి ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయంలో గల మూలవిరాట్ కు మహిళలు తెచ్చిన కలశాల జలంతో సుబ్రహ్మణ్య స్వామి దంపతులకు అభిషేకం గావించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. గురుస్వామి చేతుల మీదుగా పాల కావిడి లకు పంచామృత అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు వివిధ రకాల సుగంధ పుష్పాలతో సుందరంగా అలంకరించిన వాహనంపై స్వామివారి ఉత్సవం మూర్తిని ఆశీర్వదించి గ్రామోత్సవం గావించారు ఆలయ కమిటీ చైర్మన్ గాబు గంగాధర్ ఆధ్వర్యంలో పూజలో పాల్గొన్న స్వాములు మహిళలు గ్రామస్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వేణుమాధవ్ స్వామి ఆలయ చైర్మన్ కేళంగి నూకరాజు ఎంపీటీసీ సభ్యులు జీలకర్ర విష్ణు,, జీలకర్ర త్రిమూర్తులు, జిలకర లక్ష్మణ్ మల్లిపం బాబులు మాదేపల్లి మహేష్ గ్రామస్తులు తోట మణికంఠ గ్రామ సర్పంచ్ కొల్లి సత్యనారాయణ కంచిపోయిన శ్రీను స్వాములు అయ్యప్ప స్వాములు, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మాలధారులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో 4 స్టార్ హోటల్ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి









**శ్రీశైలం నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలమహా పుణ్యక్షేత్రంలో రూ. 83 కోట్ల వ్యయంతో 126 రూములు కలిగిన ఆధునిక 4 స్టార్ హోటల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా కనిగిరిలోని పెదఈర్లపాడు నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా 4 స్టార్ హోటల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచీ శ్రీశైలంలో భక్తుల అవసరాలకు అనుగుణంగా స్టార్ హోటల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామన్నారు. ఇందులో భాగంగానే రూ. 83 కోట్ల వ్యయంతో 126 రూములు కలిగిన ఆధునిక 4 స్టార్ హోటల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. నంద్యాల జిల్లా శ్రీశైలంలో శ్రీ వెంకటేశ్వర గ్రూప్స్ ఆధ్వర్యంలో నిర్మించబోయే 4 స్టార్ హోటల్ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగిందన్నారు. దాదాపు 1.5 ఎకరాల స్థలాన్ని 33 సంవత్సరాల లీజుకు శ్రీ వెంకటేశ్వర గ్రూప్‌కు కేటాయిస్తున్నామన్నారు. హోటల్ నిర్మాణానికి ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం లీజుకు స్థలం కేటాయించి అభివృద్ధిలో భాగస్వాములుగా చేయాలని నిర్ణయించిందన్నారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో ప్రసిద్ధి గాంచిన శ్రీ వెంకటేశ్వర గ్రూప్ శ్రీశైలంలో హోటల్ నిర్మాణానికి ముందుకు రావడం అభినందనీయమని మంత్రి అన్నారు. 18 నెలల కాల పరిమితిలో ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలని సూచించారు. ఈ హోటల్ నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం కేవలం వ్యాపార దృక్పథంలో చూడడం లేదని స్థానిక యువతకు ఉపాధి, పర్యాటక రంగానికి ఉత్సాహం, శ్రీశైలం అభివృద్ధికి బలమైన పునాది ఏర్పడుతుందని మంత్రి తెలిపారు అనంతరం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తోపాటు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ..శ్రీశైలం కేవలం ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం మాత్రమే కాదు, పర్యాటక అభివృద్ధికి కేంద్రబిందువుగా మారే సామర్థ్యం కలిగిన ప్రాంతమన్నారు. 4 స్టార్ హోటల్ భవన నిర్మాణం పూర్తయితే భక్తులు పర్యాటకులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 300 మందికి ప్రత్యక్షంగా, 1,200 మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనుందన్నారు. అనంతరం మంత్రి ,జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే ఇతర ప్రజాప్రతినిధులు నిర్మాణ స్థలాన్ని పరిశీలించి భూమి పూజ చేశారు.

# ఎల్‌టీఆర్ కేసు భూములపై నాన్ ట్రైబల్ దౌర్జన్యం ప్రభుత్వ ఉపాధ్యాయురాలి పాత్రపై కలకలం!





## తక్షణ చర్యలు తీసుకోవాలని ఆర్డీవో, ఐటీడీఏ అధికారులకు ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్!

**రంపచోడవరం, నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా గంగవరం మండలం రాజంపాలెం గ్రామ పరిధిలో నడుస్తున్న ఎల్‌టీఆర్ (ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్) కేసుకు సంబంధించిన భూముల్లో నాన్ ట్రైబల్స్ మరియు ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కలసి దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఘటన ఏజెన్సీ ప్రాంతంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాజంపాలెం గ్రామానికి చెందిన పరద సత్యనారాయణ దొర, పరద చిన్న సత్యనారాయణ దొర తరపున దిండు వీర వెంకట నాగ మహేష్, చీడిపల్లి సత్యవతి, కన్నప్ప రెడ్డి చిన్నప్పరావు, తాము సత్యవతి తదితరులపై సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ కోర్టులో ఎల్‌టీఆర్ కేసు నడుస్తున్నది. ఈ నేపథ్యంలో ఆ భూమికి ఎటువంటి సంబంధం లేని గంగవరం ఆశ్రమం బాలికల పాఠశాలలో సోషల్ టీచర్‌గా పనిచేస్తున్న పంపన ఉమాదేవి అనే ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, అలాగే నాన్ ట్రైబల్ నాగేశ్వరరావు అనే వ్యక్తి కలిసి భూమిలోకి ప్రవేశించి దౌర్జన్యానికి పాల్పడ్డారని పిటిషనర్ల కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ ఘటనపై బాధితులు ఆదివాసి సంక్షేమ పరిషత్‌ను ఆశ్రయించగా, ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం రంపచోడవరం ఇన్‌ఛార్జ్ ఆర్డీవో అంబేద్కర్, ఐటీడీఏ ఏపీవోలను కలసి అధికారికంగా ఫిర్యాదు సమర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ ు కోర్టులో కేసు నడుస్తున్న భూమిలో ప్రభుత్వ ఉద్యోగి, అది కూడా పాఠశాల సమయాల్లో ఉండే ఉపాధ్యాయురాలు వెళ్లి నాన్ ట్రైబల్‌తో కలిసి దౌర్జన్యం చేయడం పూర్తిగా చట్ట విరుద్ధం. దీనిపై జిల్లా కలెక్టర్, ఐటీడీపీవో, ఆర్డీవో గారు వెంటనే స్పందించి సీసీఎ రూల్స్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి," అన్నారు. అలాగే నాన్ ట్రైబల్ పీర్ల నాగేశ్వరరావుపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివాసి భూములపై నాన్ ట్రైబల్స్ దౌర్జన్యం పెరుగుతోందని, కొంతమంది ఆదివాసులను బినామీలుగా పెట్టి భూములు సొంతం చేసుకుంటున్నారని, ఇది ఏజెన్సీ చట్టాలకు విరుద్ధమని శ్రీను తీవ్రంగా విమర్శించారు. ఆయన ఉన్నతాధికారులు ఈ తరహా అక్రమ భూస్వాధీనాలపై వెంటనే దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్ దొర, కోఆర్డినేటర్ పీతా ప్రసాద్, పరద శివరామకృష్ణ, కలముల జోగిరాజు దొర, కడవాల శ్రీను బాబు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పెల్ల గ్రామంలో ఘనంగా శ్రీ లక్ష్మీ గణపతి హోమం





**ఆలమూరు, నవంబర్ 11(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో వేంచేసియున్న శ్రీ పార్వతి మల్లేశ్వర స్వామివారి ఆలయంలో మంగళవారం భక్తి సాన్నిధ్యంలో శ్రీ లక్ష్మీ గణపతి హోమం ఘనంగా నిర్వహించబడింది. ఈ పుణ్య కార్యక్రమానికి గురు స్వామి నాగిరెడ్డి బూరయ్య స్వామి, ఆలయ అర్చకులు యలమంచిలి పళ్ళం రాజు (రాజశేఖర్), బుచ్చిరాజు సోదరులు ప్రధాన నిర్వాహకులుగా వ్యవహరించారు. హోమం ప్రారంభానికి ముందు వేద మంత్రాలతో వాతావరణం మార్మోగగా, భక్తులు స్వామి సన్నిధిలో దీపారాధనలు చేసి పూజలు నిర్వహించారు. హోమాగ్ని మధ్యలో గణపతి మంత్రోచ్చారణలతో పూర్ణాహుతులు సమర్పించగా, ఆధ్యాత్మిక ఉత్సాహం గ్రామమంతా వ్యాపించింది. స్వామివారి ఆశీర్వాదం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలో పాల్గొన్నారు. హోమం అనంతరం ప్రసాద వితరణ కూడా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గురు స్వామి నాగిరెడ్డి బూరయ్య స్వామి మాట్లాడుతూ "భక్తితో చేసిన ప్రతి హోమం మనసుకు శాంతి, కుటుంబానికి శ్రేయస్సు, గ్రామానికి సౌభాగ్యం తెస్తుంది," అని పేర్కొన్నారు. అలాగే అర్చకులు రాజశేఖర్, బుచ్చిరాజు సోదరులు గ్రామ ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. లైటింగ్ గణేష్ స్వామి వారి ప్రత్యేకమైన సౌండ్ సిస్టం,లక్కీ క్లిక్, వివిఫ్ ఎక్స్ ఎడిటింగ్ ఫోటో, వీడియో కవరేజ్ తో ఎంత అద్భుతంగా ఈ కార్యక్రమం కొనసాగి యావన్మంది అయ్యప్ప స్వాములు శివ స్వాములు,భక్తుల ఈ లక్ష్మీ గణపతి హోమ కార్యక్రమాన్ని కనులారా వీక్షించి స్వామివారి యొక్క తీర్థ ప్రసాదములు స్వీకరించారు.



# క్షేత్ర స్థాయిలో మినుము పంటల పరిశీలన

**యర్రగొండపాలెం నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల అధికారులు మండలంలోని తమ్మడపల్లి గుర్రపుశాల గ్రామసభలు నిర్వహించారు. ముందుగా మండల వ్యవసాయ అధికార కే నీరజ మాట్లాడుతూ, గ్రామాలలో సాగుచేసిన పంటల వివరాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా కంది, మొక్కజొన్న ,మిరప,మినుము పొగాకు సాగు చేసినట్లుగా రైతులు తెలిపారు. రైతులు విచక్షణ రహితంగా పురుగుమందులు వాడకుండా వ్యవసాయ శాఖ వారి సలహాలు సూచనలు పాటించాలని తెలియజేశారు. పంట మార్పిడి ఆచరించడం వలన భూసారం పెరుగుతుందని సూచించారు. ప్రత్యామ్నాయ పంటలతో వ్యవసాయం లాభసాటిక మారుతుందని రైతులకు తెలియజేశారు. ఈ రబీ లో రైతులకు కావలసిన మినుము పప్పు సెనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయి కావలసిన రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రంలో సంప్రదించాలని తెలిపారు. సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులతోనే అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు.రైతులు పొగాకు సాగుని తగ్గించి ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న, మినుము సాగు చేయాలని సూచించారు. కంపెనీల ద్వారా మొక్కజొన్న పొగాకు పండించే రైతులు తప్పనిసరిగా కంపెనీల నుండి ఒప్పంద పత్రాలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా నల్ల బర్లీ పొగాకు సాగు చేసినా లేదా ప్రోత్సహించినా వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులతో కలిసి సాగు చేసిన పంటలను ప్రస్తుతం మినుము పంట పూత దశలో ఉంది. మినుము పంటలో గూడ పురుగు గమనించడం . ఈ పురుగు పూత దశలో ఉన్న మినుము పంటను ఆశించి పూత మొత్తాన్ని గూడు చేసుకుని హాని కలుగజేస్తుంది. దీని నివారణకు ఇమా మెక్టిన్ బెంజోటే అనే మందును 80 నుంచి 90 గ్రాములు ఒక ఎకరానికి పిచికారి చేసుకోవాలి.సూక్ష్మ పోషకాల లోపం గమనించటం జరిగింది .దీనికి సూక్ష్మపోషక మిశ్రమం ను పిచికారి చేయాలని తెలిపారు.కందిలో ఆకు చుట్టు పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లు గమనించడం జరిగింది దీని నివారణకు నోవాల్యూరన్ 10%%జుజ% మందును ఎకరానికి 200 మిల్లీ లీటర్లు 200 లీటర్ల లో కలిపి పిచికారీ చేయాలి.

# జడ్. గంగవరం' రోడ్డు పనులకు స్పీకర్ శంకుస్థాపన

## నాబార్డ్ నిధులు రూ. 45 లక్షలు మంజూరు





**నర్సీపట్నం నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** ?నర్సీపట్నం %-% తాళ్ళపాలెం రోడ్డు నుండి జడ్. గంగవరం వరకు నూతన రోడ్డు నిర్మాణ పనులకు గౌరవ ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్న మాట్లాడుతూ ?ఈ రోడ్డు నిర్మాణానికి నాబార్డ్ నిధుల నుండి రూ. 45 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ ప్రణాళికలో భాగంగా 1.60 కిలోమీటర్ల పొడవున రోడ్డు నిర్మాణంతో పాటు, ఒక శ్లాబ్ కల్వర్టును కూడా నిర్మించనున్నారు. ?ఈ నూతన రోడ్డు నిర్మాణం పూర్తికావడం ద్వారా జడ్. గంగవరం మరియు దుంగలవానిపాలెం గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడనుంది అని స్పీకర్ అన్నారు. ఈ కార్యక్రమంలోజనసేన నియోజవర్గం ఇంచార్జ్ రాజన్న వీర సూరిచంద్రఆర్డీఓ వి వి రమణ, టిడిపి మండల అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గోమంగి మండలం ఏర్పాటుచేయాలి,

## దీంతో మారుమూల పంచాయతీలు అభివృద్ధి.

## ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** గోమంగి మండలం ఏర్పాటుతోనే, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల పంచాయతీలు అభివృద్ధి అభివృద్ధి. చెందుతుందని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జిల్లాలు డివిజన్లు మండలాలు ఆ ప్రాంత భౌగోళిక పరిస్థితులు పరిశీలించి సాధ్య సాధ్యాలబట్టి మండలాలు పునర్విభజన చేసి మారుమూల ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా చేస్తున్న మంచి కార్యక్రమానికి స్వాగతిస్తున్నామని, గతంలో తెలుగుదేశం ప్రభుత్వం మంత్రి మణికుమారి గారి తో గోమంగి మారుమూల ప్రాంతాలకు రోడ్డు విద్యుత్ ఆసుపత్రి వంటి మౌలిక సదుపాయాలు కల్పించారు. వారు గుర్తు చేశారు, అదేవిధంగా గత 35 సంవత్సరాల పైగా గోమంగి మండలం ఏర్పాటు చేయాలని ఉద్యమాలు నడుస్తుందని, గోమంగిలో మండలం ఏర్పాటుతోనే మారుమూల మావోయిస్టు ప్రభావిత పంచాయతీలు అభివృద్ధి చెందుతుందని వారన్నారు. మండలాల పునర్విభజన కార్యక్రమాలు వేగవంతం చేయాలని వారు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఆలమూరు మండలాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయాలి.






**ఆలమూరు,నవంబర్11(అఖండ భూమి న్యూస్):** జిల్లాల పునర్విభజనలో భాగంగా ఆలమూరు మండలాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయాలని కోరుతూ జేఏసీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన ఆలమూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద నిరసనలు తెలియజేసి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎంపీడీవో ఏ రాజుకు అర్జీని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య, వైద్యం అన్ని రంగాలు రాజమహేంద్రవరంతోనే అనుబంధం ఉండటంతో పాటు, జిల్లా కేంద్రమైన అమలాపురం 60 కిలో మీటర్ల దూరంగా ఉండటం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మన మండలాన్ని తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో కలపాలని, ప్రభుత్వం ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని వివరిస్తూ వారు డిమాండ్ చేశారు. అలాగే జిల్లాల విభజనలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉప సంఘంలో ఉన్న ఏడుగురు మంత్రులకు రిజిస్టర్ పోస్టుల ద్వారా వినతి పత్రాలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు కొప్పనాతి శ్రీనివాసరావు, కొండె రామకృష్ణ, సత్తిబాబు, కొత్తియ్య, చంద్రశేఖర్, రవికుమార్, శామ్యూల్, విశ్రాంత ఉపాధ్యాయులు యేసురాజు మాస్టర్, లక్ష్మణరావు మాస్టర్, ప్రైవేట్ స్కూల్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి



**యానాం నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన ప్రాంతీయ పరిపాలన అధికారి అంకిత్ కుమార్ ఐ.ఎ.ఎస్, ఎస్పీ-వరదరాజన్, ఎస్సై-శేరు నూకరాజు, హంసాని రామ లక్ష్మణుడు,కొల్లు ప్రసాద్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్యసమర యోధుడు మరియు భారతదేశ తొలి విద్యాశాఖామంత్రిగా విద్యాభివృద్ధికి బాటలు వేసిన మహోన్నత వ్యక్తి యని,ఆయన అసలు పేరు మోహియుద్దీన్ అహ్మద్,అబుల్ కలాం అనేది బిరుదని ఆజాద్ కలంపేరని,ఆలియా బేగమ్- ఖైరుద్దీన్ అహమ్మద్ లకు1888 నవంబరు11న మక్కాలో జన్మించారని, ఆజాద్ భారత స్వాతంత్ర్య సమర ముఖ్య నాయకులలో ఒకరు ప్రఖ్యాత పండితుడు-కవి.. ఆజాద్ అరబిక్, ఇంగ్లీష్,ఉర్దూ,హిందీ, పెర్షియన్,బెంగాలీ మొదలగు అనేక భాషలలో ప్రావిణ్యులని భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలపాటు విద్యాశాఖామంత్రిగా పనిచేసారని ఈ సందర్భంగా నూకరాజు తెలిపారు.

# నర్సిపూడి-వెదురుమూడి రోడ్డు కు ఎమ్మెల్యే బండారు శంకుస్థాపన,తీరనున్న రహదారి కష్టాలు.





**ఆలమూరు, నవంబర్ 11(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం నర్సిపూడి గ్రామం నుండి వెదురుమూడి వెళ్ళే రోడ్డుపై గత ఆరున్నర ఏళ్లుగా ప్రయాణించాలంటే ప్రజలు నిత్యం నరకం చూసేవారు. నిత్యావసరాలకు వెళ్లేవారు, వ్యాపార వాణిజ్య రంగాల వారు ఈ రహదారి గుండా ప్రయాణించాల్సిందే. ఈ గ్రామాల ప్రజలు పడుతున్న కష్టాలు చూసి నర్సిపూడి గ్రామ టిడిపి ఇన్చార్జి రాయుడు వెంకటస్వామి(బాబ్జి), దున్నే స్వామి నాయుడు స్థానిక నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యానందరావు దృష్టికి తీసుకుని వెళ్లడంతో అయన స్పందించి సుమారు రు. 3.85 కోట్ల రూపాయలతో వ్యయంతో బీ టి(తారు) రోడ్డు నిర్మాణానికి మంగళవారం ఉదయం శంకుస్థాపన కార్యక్రమానికి కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యానందరావు మరియు కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ లు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.టీడీపీ నాయకులు దున్నే స్వామి నాయుడు,రాయుడు వెంకటస్వామి(బాబ్జి) చేసిన కృషికి నర్సిపూడి గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి కూటమి నాయకులు, మండల స్థాయి నాయకులు కూటమి శ్రేణులు కార్యకర్తలు సంబంధిత అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అఖండ భూమి
బుధవారం 12-11-2025

# పెనికేరు గ్రామంలో పంట నష్టం పై కేంద్ర బృందం పర్యటన



**ఆలమూరు, నవంబర్ 11(అఖండ భూమి న్యూస్):** అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం పెనికేరు గ్రామంలో ఇటీవల వచ్చిన మొంథా తుఫాన్ కారణంగా జరిగిన పంట నష్టం పై కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నుండి డిప్యూట్ అయిన నలుగురు సభ్యుల బృందం ఆలమూరు మండల పరిధిలో పెనికేరు గ్రామంలో మంగళవారం పాడీ పంటకు జరిగిన నష్టాన్ని సమగ్రంగా పరిశీలించినట్లు వెల్లడించారు. ఎలక్ట్రిసిటీ, అగ్రికల్చర్ విభాగాల నిపుణులతో కలిసి పెనికేరు, ఆలమూరు ప్రాంతాల్లో పంట నష్టం పరిస్థితిని అవగాహన చేసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలో సుమారు 70,000 ఎకరాల్లో పంట మరియు 2,500 ఎకరాల్లో అరటి తోటలతో పాటు ఇతర హార్టికల్చర్ ప్లాంటేషన్లకు కలిగిన నష్టాలను కేంద్ర బృందం సూటిగా పరిశీలించి, తర్వాత సంబంధిత శాఖ అధికారుల ద్వారా అందించిన సమాచారం వివరించారు అన్నారు. మొంథా సైక్లోన్ సమయంలో తీసుకున్న ఏర్పాట్లు, విద్యుత్ సేవ పునరుద్ధరణ వేగం, ఇతర సహాయక చర్యలు రైతులకు పంపిణీ చేసిన విధానాలు ఈ సందర్భంగా వివరించారు. పంట నష్టం తీవ్రత, దానివల్ల రైతులు ఎదుర్కొన్న కష్టాలు, మిల్లింగ్ సమయంలో కలిగే నష్టాల వివరాలను బృందానికి వివరించినట్లు కలెక్టర్ మాట్లాడారు. కేంద్ర బృందం ఈ సమాచారం స్వీకరించి సానుకూల స్పందన అందించినట్లు అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలియజేశారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అవసరమైన చర్యలు తక్షణమే తీసుకునేలా కార్యక్రమం జరిగింది అన్నారు. అనంతరం ప్రతి పక్ష పార్టీ నాయకులు రైతులను త్వరితగతిని ఆదుకొనే ల తమ తమ రిప్రెజెంటేషన్ అందచేశారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రంధాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతి కార్యక్రమం



**చిలకలూరిపేట నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో మంగళవారం గ్రంధాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మాజీ కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతి కార్యక్రమం జరిగింది. గ్రంధాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీ విమర్శకులు డా.పీవీ.సుబ్బారావు పాల్గొని మాట్లాడారు. అబుల్ కలాం దేశానికి చేసిన సేవ గురించి వివరించారు. తొలుత ఆ మహనీయుని చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ కార్యదర్శి డా.దార్ల బుజ్జిబాబు, సభ్యులు ధూళిపాళ వెంకట్రావు, షేక్ సిద్ధాంతి కరిముల్లా, బి.అజయ్ బాబు, చుక్క విన్సెంట్ పాల్, జాఫర్ గ్రంథాలయ ఇంచార్జ్ అధికారి.డి. వీర్రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నవరంలో ఇండస్ట్రియల్ పార్క్ కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ





**ప్రత్తిపాడు,నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,అన్నవరంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ సమీపంలోని జాతీయ రహదారిపై మూడు ఎకరాల విస్తీర్ణంలో సుమారు 15 కోట్ల రూపాయల వ్యయంతో సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ (ఇండస్ట్రియల్ పార్క్) నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే సత్యప్రభ భూమి పూజ నిర్వహించారు. ఈ ప్రాజెక్టు సీడీపీ మరియు ఏపీఐసి క్యాపిటల్ ఫండ్ నిధులతో అమలు కానుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి,ఆర్థికంగా వారిని ఎదగనివ్వాలనే లక్ష్యంతో సీఎం నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి శ్రీకారం చుట్టారని తెలిపారు. అందులో భాగంగా అన్నవరంలో రూ.15 కోట్ల నిధులతో ఇండస్ట్రియల్ పార్క్‌ను నిర్మించబోతున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తూ,యువత స్వయం ఉపాధి పొందేందుకు,పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే సత్యప్రభ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ,నియోజకవర్గ జనసేన సమన్వయకర్త మేడిశెట్టి బాబీ,నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు,ఏపీఐసి జోనల్ మేనేజర్ రమణారెడ్డి,సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా,స్థానిక కూటమి నాయకులు వీర్ల సూరిబాబు,బద్ది రామారావు,గాబు కృష్ణమూర్తి,బొమ్మిడి సత్తిబాబు,రాజాల చిట్టిబాబు,బచ్చుల గంగ,ఈగల దేవుళ్లు,రాజాల చిట్టిబాబు,కరణం సుబ్రహ్మణ్యం,గాబు సుభాష్,తలపంటి బుజ్జి,ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రత్తిపాటి పుల్లారావు నీ కలసి కృతజ్ఞతలు తెలిపిన దాసరి కార్పొరేషన్ డైరెక్టర్‌గా



**చిలకలూరిపేట నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన చెన్నూరి బ్రహ్మయ్య మంగళవారం మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును పట్టణంలోని క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుని చెన్నూరి బ్రహ్మయ్య శాలువాతో సత్కరించారు. అనంతరం బ్రహ్మయ్య మాట్లాడుతూ పార్టీలో నాకు ఈ పదవి ఇచ్చినందుకు, మా నాయకులు శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేస్తూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు...

# ఎమ్మెల్యే సత్యప్రభ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ ఖాది అండ్ విలేజ్ ఇండస్ట్రీ బోర్డు వైస్ చైర్మన్ శ్రీ కొమ్మల కన్నబాబు మర్యాదపూర్వకంగా కలిశారు





**నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు శ్రీ కొమ్ముల తిరుపతి కుమార్ (కన్నబాబు) ఆంధ్రప్రదేశ్ ఖాది అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు వైస్ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా, ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడి టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే సత్య ప్రభ ని మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే సత్య ప్రభ కి, అలాగే తనపై విశ్వాసం ఉంచిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి, యువనేత లోకేష్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యే సత్య ప్రభ ఈ సందర్భంగా మాట్లాడుతూ, పార్టీ కోసం నిజాయితీగా శ్రమించే వారికి తగిన గుర్తింపు లభిస్తుంది అనడానికి కన్నబాబు కి దక్కిన ఈ గౌరవమే నిదర్శనం అని పేర్కొన్నారు. వారికి నా అభినందనలు అన్నారు .

# గాలిపాడు పంచాయతీలో రోడ్లు నిర్మించాలి

జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు వినతి పత్రం

సిపిఐ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ.

రంపచోడవరం డివిజన్ కార్యదర్శి కుమార్



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** రంపచోడవరం డివిజన్ పరిధిలోగల వై రామవరం మండలం గాలిపాడు గ్రామపంచాయతీ బూరుగుపాలెం నుండి ఏడు గ్రామాలు కలుపుతూ రోడ్డు నిర్మాణం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆ గ్రామాల ప్రజలతో అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను సోమవారం కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ గిరిజనులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలందరూ కూడా వ్యవసాయ కుటుంబాలేనని వారికి వ్యవసాయం చేసుకొనడానికి కూడా వీలుగా లేకుండా రోడ్లు లేవని విద్యా వైద్యం పూర్తిగా అందడం లేదని అన్నారు దౌలిపాడుపంచాయతీ పరిధిలో ఉన్న బూరుగుపాలెం నుండి మొలగనపూడి వెళ్ళుటకు గాని బూరుగుపాలెం నుండి అన్నం పాలెం అమ్మపేట చందుర్తి మీదుగా రేగడి పాలెం వరకు రోడ్డు లేక ప్రజలు అనారోగ్యం పాలైన వారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు తక్షణమే ఈ గ్రామాలన్నిటినీ కలుపుతూ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు వై రామారావు మండలం అప్పరపార్టు తంగేడుకోట గ్రామం చుట్టుపక్కల మూడు గ్రామాలకు గాను అంగన్వాడీ పోషకాలు సరిగా అందడం లేదని తంగేడుకోటలో అంగన్వాడీ కార్యకర్త నియమించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేసినట్టు ఆయన తెలిపారు కొయ్యూరు మండల పరిధిలో గల మతం భీమవరం పంచాయతీకి అంగన్వాడీ పోషకాలను మారేడుమిల్లి సిడిపిఓ గారి ద్వారా అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్టు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జుట్టుక కుమార్ దుంరిగూడ కార్యదర్శి సింహాచలం రంపచోడవరం నాయకులు దినేష్ రెడ్డి బూరుగుపాలెం నాయకులు కెద్చర్ల లింగారెడ్డి బొగ్గుల రాజారెడ్డి చందుర్తి నాయకులు పల్లాల పండు రెడ్డి తదితరులు పాల్గొన్నారుబూరుగుపాలెం నుండి ఏడు గ్రామాలు కలుపుతూ రోడ్డు నిర్మాణం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆ గ్రామాల ప్రజలతో అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను సోమవారం కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ గిరిజనులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలందరూ కూడా వ్యవసాయ కుటుంబాలేనని వారికి వ్యవసాయం చేసుకొనడానికి కూడా వీలుగా లేకుండా రోడ్లు లేవని విద్యా వైద్యం పూర్తిగా అందడం లేదని అన్నారు దౌలిపాడుపంచాయతీ పరిధిలో ఉన్న బూరుగుపాలెం నుండి మొలగనపూడి వెళ్ళుటకు గాని బూరుగుపాలెం నుండి అన్నం పాలెం అమ్మపేట చందుర్తి మీదుగా రేగడి పాలెం వరకు రోడ్డు లేక ప్రజలు అనారోగ్యం పాలైన వారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు తక్షణమే ఈ గ్రామాలన్నిటినీ కలుపుతూ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు వై రామారావు మండలం అప్పరపార్టు తంగేడుకోట గ్రామం చుట్టుపక్కల మూడు గ్రామాలకు గాను అంగన్వాడీ పోషకాలు సరిగా అందడం లేదని తంగేడుకోటలో అంగన్వాడీ కార్యకర్త నియమించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేసినట్టు ఆయన తెలిపారు కొయ్యూరు మండల పరిధిలో గల మతం భీమవరం పంచాయతీకి అంగన్వాడీ పోషకాలను మారేడుమిల్లి సిడిపిఓ గారి ద్వారా అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్టు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జుట్టుక కుమార్ దుంరిగూడ కార్యదర్శి సింహాచలం రంపచోడవరం నాయకులు దినేష్ రెడ్డి బూరుగుపాలెం నాయకులు కెద్చర్ల లింగారెడ్డి బొగ్గుల రాజారెడ్డి చందుర్తి నాయకులు పల్లాల పండు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# త్రిపురాంతకం లేళ్లపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది



**త్రిపురాంతకం నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలోని త్రిపురాంతకం మరియు లేళ్లపల్లి గ్రామాల్లో వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకటరమణ మరియు మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వరరెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారంనిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకట రమణ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో పండించే పంటల గురించి అడిగి తెలుసుకున్నారు. .అలాగే లేళ్లపల్లి గ్రామంలో కంది, మిరప పంటలను పరిశీలించటం జరిగింది. మిరప పంట లో పంటలో నల్లిని గమనించారు, నల్లి నివారణకు ముందస్తు చర్యగా పసుపు, బ్లూ రంగు జిగురు అట్టలు తగిలించు కోవాలి అని సూచించారు . దాని వలన కొంత వరకు పురుగు ఉధృతి తగ్గించుకోవచ్చని తెలిపారు, అదే విధంగా మండల వ్యవసాయ అధికారి గారు మాట్లాడుతూ ప్రతి రైతు మోతదు కు మించి ఎరువులు వాడరాదు అని తెలపటం జరిగింది, ఎక్కువ మోతదు లో ఎరువులు వాడటం ద్వారా పురుగుల ఉధృతి ఎక్కువ అయి పంటకు నష్టమే కానీ లాభం చేకూరదు అని తెలిపారు. అదే విధంగా వ్యవసాయ అధికారి బి. సంగమేశ్వర రెడ్డి త్రిపురాంతకం గ్రామంలో వరి పంట ను పరిశీలించటం జరిగింది. వరి పంటలో కాండం కుళ్ళు తెగ్గులు, అగ్గి తెగులను గమనించటం జరిగింది. కాండం కుళ్ళు తెగుళ్ల నివారణకు హెక్సకోనజోల్ 2.5 మి. లి లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి అని తెలిపారు.పంటలో అగ్గి తెగులు ఎక్కువ గా ఉన్నట్లయితే ట్రైసైక్లోజోల్ 75% డబ్ల్యు పి ను ఎకరానికి 125 గ్రాములు పిచికారీ చేసుకోవాలి అని సూచించటం జరిగింది. అదే విధముగా రబీ సాగు చేసే రైతులకు మినుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు 30% సబ్సిడీ అని తెలిపారు. ధర కిలో 98 రూపాయలు అని తెలపటం జరిగింది. కావలసిన రైతులు స్థానిక రైతు సేవ కేంద్ర సిబ్బంది ని సంప్రదించండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ అబిద్ హుస్సేన్ ,పర్వీన్ బేగం, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఏలీయా, ఐ సి ర్ పి లు మరియు గ్రామ రైతులు,పెద్దలు పాల్గొన్నారు

# ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో వార్షిక తనిఖీ చేసిన ఐజి జివిజి అశోక్ కుమార్








పిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడితే రౌడీ షీట్ ఓపెన్

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

గంజాయిపై ఉక్కుపాదం

మీడియా సమావేశంలో ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్

**ప్రత్తిపాడు, నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** వార్షిక తనిఖీలో భాగంగా ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో కాకినాడ జిల్లా ఎస్పి జి బిందు మాధవ్ తో కలిసి ఏలూరు రేంజ్ ఐజి జి వి జి అశోక్ కుమార్ తనిఖీలు చేపట్టారు. ముందుగా ఐజి అశోక్ కుమార్ కి పోలీస్ అధికారులు స్వాగతం పలకగా,పోలీస్ గార్డు సిబ్బంది గౌరవ వందనం చేసారు. అనంతరం ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఐజి జి వి జి అశోక్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ వార్షిక తనిఖీలో భాగంగా ప్రత్తిపాడు ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ పోలీస్ స్టేషన్ కు రావడం జరిగిందని తెలుపుతూ ప్రత్తిపాడు సర్కిల్ పరిధిలో పోలీసుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్తిపాడు సర్కిల్ పరిధిలో మేజర్ ఇష్యూస్ ఏమి లేవని,రొటీన్ క్రైమ్ మాత్రమే ఉందని,వాటిని వెంటనే పరిష్కరించడం కూడా జరుగుతుందన్నారు. ఏలూరు రేంజ్ పరిధిలో ఉన్న జాతీయ రహదారిపై సబ్ డివిజన్ పరిధిలో ప్రతిరోజు ఒక ఎస్సైతో పెట్రోలింగ్ చేసే విధంగా ఎస్పీలకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. చిన్న పిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడితే రౌడీ షీట్లు ఓపెన్ చేస్తామని తెలిపారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. రాత్రిపూట ఈ మధ్యకాలంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నందున డ్రంక్ అండ్ డ్రైవ్,ఓవర్ స్పీడుపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. గంజాయి రవాణా చేసేవారిపై, విక్రయించే వారిపై,సాగు చేసే వారిపై ప్రత్యేక నిఘా చేపట్టాలని ఆదేశాలు జారీ చేశామని ఆయన తెలిపారు. అలాగే గుడ్ టచ్,బ్యాడ్ టచ్, సోషల్ మీడియాలో వేధింపులు తదితర అంశాలపై బాల బాలికలకు శక్తి టీంలతోపాటు స్థానిక ఎస్సైలతో అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు,ప్రత్తిపాడు,ఏలేశ్వరం,అన్నవరం ఎస్సైలు ఎస్ లక్ష్మి కాంతం,ఎన్ రామలింగేశ్వరరావు,ఎల్ ప్రసాద్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి విజన్.. రాష్ట్ర ప్రగతికి, ఏపీ పారిశ్రామిక పురోగతికి ఆక్సిజన్.. : ప్రత్తిపాటి

విశాఖ సిఐఐ సమ్మిట్.. ఏపీలో పారిశ్రామిక విప్లవానికి నాంది పలకనుంది...

భాగస్వామ్య సదస్సు పెట్టుబడులు, ఒప్పందాలతో యువతకు 7.5 లక్షల ఉద్యోగాలు

పరకామణి సొమ్ము పప్పుబెల్లాల్లా పంచుకున్నందునే వైసీపీనేతలు విచారణకు అడ్డు తగులుతూ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు



**చిలకలూరిపేట నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** “ ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ రాష్ట్ర ప్రగతికి, జగన్ విధ్వంస, అవినీతి పాలనతో నిర్వీర్యమైన ఏపీ పారిశ్రామిక పురోగతికి ఆక్సిజన్ లా పనిచేస్తోంది. కూటమిప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న విశాఖ సిఐఐ సమ్మిట్.. ఏపీలో పారిశ్రామిక విప్లవానికి నూతన శకానికి నాంది పలకనుంది. సమ్మిట్ తో కలిగే లబ్ధితో రాష్ట్రం ఇన్ ఫ్రాస్ట్రక్చర్, గ్రీన్ ఎనర్జీ, స్మార్ట్ సిటీల వృద్ధి, క్వాంటమ్, ఏఐ ఆవిష్కరణల్లో జెట్ స్పీడ్ తో ముందుకెళ్లడం ఖాయం.

**9.8 లక్షల కోట్ల పెట్టుబడులతో రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం..**

9.8 లక్షల కోట్ల పెట్టుబడులు రాక.. 410 ఒప్పందాల కార్యరూపం రాష్ట్ర పారిశ్రామిక విప్లవంలో నూతన అధ్యాయమనే చెప్పాలి. మంత్రి లోకేశ్ సమర్థత.. పట్టుదల.. కృషితో పెట్టుబడుల ఆకర్షణలో నవ్యాంధ్రప్రదేశ్ స్వల్పకాలంలోనే అంతర్జాతీయస్థాయిలో అగ్రభాగాన నిలవడం ఖాయం. సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహణతో ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలైన ఇంటికో పారిశ్రామికవేత్త.. 20 లక్షల ఉద్యోగాల కల్పన అమలు దిశగా కీలక ముందడుగు పడనుంది. సదస్సు కేంద్రంగా జరిగే ఒప్పందాల ద్వారా ప్రభుత్వ కృషితో 7.5 లక్షల ఉద్యోగాలు లభించనుండటం రాష్ట్ర యువతకు గొప్ప వరమనే చెప్పాలి. జగన్ దుర్మార్గపాలన పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలను రాష్ట్రానికి దూరంచేస్తే, చంద్రబాబు సుపరిపాలన ప్రపంచ పారిశ్రామిక దిగ్గజాలను ఏపీకి ఆకర్షిస్తోంది. వైసీపీ ప్రభుత్వంలో అడ్డగోలుగా అమలైన జే ట్యాక్స్, అవినీతి, బెదిరింపులతో రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రాకుండా పోయాయి. ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం కేవలం 5 లక్షల కోట్ల పెట్టుబడులు 5.13 లక్షల ఉద్యోగాల సాధనకే పరిమితమైంది.

**వైసీపీనేతలు ఎందుకు విచారణకు సహకరించరు?**

శ్రీవారి లడ్డూ నెయ్యి కల్తీలో తమపాత్ర.. ప్రమేయం లేనప్పుడు వైసీపీనేతలు ఎందుకు భుజాలు తడుముకుంటున్నారు. సిట్ దర్యాప్తును నీరుగార్చేలా నిందారోపణలతో ఎందుకు ప్రభుత్వ విచారణకు అడ్డుతగులుతున్నారు పరకామణి సొమ్ముసహా స్వామివారి ఆస్తుల్ని, ప్రజల కష్టార్జితాన్ని పప్పుబెల్లాల్లా పంచుకున్నారు గనుకే.. వైసీపీనేతలు పదేపదే తితిదేపై, ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు. ఏడుకొండలవాడితో పెట్టుకున్నవారికి పుట్టగతులుండవనేది జగమెరిగిన సత్యం అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.

# ఎమ్మెల్యే బండారు తనయుడు సందీప్ ని,డాక్టర్ చల్లా సోదరులను ఘనంగా సన్మానించిన శ్రీ కృష్ణదేవరాయ కాపు సంఘం వారు



**ఆలమూరు, నవంబర్ 11(అఖండ భూమి న్యూస్):** శ్రీ కృష్ణ దేవరాయ కాపు సంఘం, రావులపాలెం వారి ఆధ్వర్యంలో కాపుల కార్తీక మాస వనసమారాధన మంగళవారం రావులపాలెం శ్రీ కృష్ణ దేవరాయ కాపుల కళ్యాణ మండపం వద్ద జరిగినది.కాపు సోదరులు, సోదరీమణులు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారని శ్రీ కృష్ణ దేవరాయ కాపు సంఘం వారు తెలియజేసారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణ దేవరాయ కాపు సంఘం వారు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తనయుడు సందీప్ ను,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ను, ఆలమూరు శ్రీ కృష్ణ దేవరాయ కాపు సంఘం అధ్యక్షులు చల్లా నానాజీని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ చల్లా మాట్లాడుతూ గుంటూరు జిల్లా కందుకూరి వద్ద జరిగిన సంఘటనలో మృతి చెందిన కాపు నాయకుడు కుటుంబానికి న్యాయం జరగాలని ముందుగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు స్పందించి ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని కాపు జాతిని ఏకంచేసి మృతుడి కుటుంబానికి రూ. 50 లక్షలు సాయం చేయించారని, అలాగే నా వంతు సాయంగా లక్ష రూపాయలు విరాళం ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సమక్షంలో అందజేశానని డాక్టర్ చల్లా అన్నారు.అలాగే కాపు బలిజ జెఏసికి నిరంతరం అందుబాటులో ఉంటూ తన సహాయ సహకారాలు అందిస్తానని,కందుకూరి వద్ద జరిగిన సంఘటనలో మృతి చెందిన కాపు నాయకుడు కుటుంబానికి ప్రభుత్వం రెండు ఎకరాల పొలాన్ని, 15 లక్షల రూపాయలను పరిహారం ప్రకటించడం చాలా తృప్తికరమని,ఆ ఇచ్చిన రెండు ఎకరాలు నాణ్యమైన పంట భూమి ఇవ్వాలని కోరానని,అలాగే కాపులకి ఏ సమస్య వచ్చినా రాజకీయ పార్టీల కతీతంగా అందరూ ఏకమవ్వాలని డాక్టర్ చల్లా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్,రాష్ట్ర తెలుగురైతు అధ్యక్షులు ఆకుల రామకృష్ణ,రావులపాలెం సిఆర్సీ మాజీ అధ్యక్షులు నందం సత్యనారాయణ, ఆలమూరు మండల వైస్ ఎంపీపీ వాసంశెట్టి దుర్గాభవాని సాయిబాబు,ఎలుగుబంటి సాయిబాబు,ఎలుగుబంటి బూరయ్య,ఎలుగుబంటి చంటి,డిపిరావు, సామంతుల నాని,ఎరుకొండ గణేష్,నార్గని సెంథిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఉచిత ఇంటిస్థలం : ప్రత్తిపాటి

పట్టణంలో నివాసయోగ్యం లేని పేదల్లో 199 మందికి రేపు ఇళ్ల మంజూరు.

టిడ్కో గృహాల్లో నివాసముండని వారి రిజిస్ట్రేషన్లు రద్దుచేసి, త్వరలోనే అర్హులైన కొత్తవారికి కేటాయిస్తాం.







**చిలకలూరిపేట నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదికలో భాగంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన మాజీమంత్రి ప్రత్తిపాటి. పేద, మధ్యతరగతి వర్గాల చిరకాల వాంఛ అయిన సొంతింటి కలను నిజం చేయాలన్న ధృఢ సంకల్పంతో కూటమిప్రభుత్వం ఉందని, త్వరలోనే పట్టణాలు, గ్రామాల్లో ఇంటిస్థలం లేనివారిలో అర్హుల్ని గుర్తించి ఉచితంగా స్థలాలు మంజూరు చేయనుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. తమ సమస్యలు, ఇబ్బందులు తెలియచేస్తూ ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించిన ప్రత్తిపాటి. వాటి పరిష్కారంలో భాగంగా అధికారయంత్రాంగంతో మాట్లాడి, ప్రజలకు త్వరగా న్యాయం చేయాలని సూచించారు. పట్టణంలో నివాసముండే ఇళ్లులేని 199 పేద కుటుంబాలకు రేపు (బుధవారం) ప్రభుత్వం నిర్మించిన ఇళ్లను మంజూరు చేయనున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. తమకు ఇంటి స్థలాలు కావాలని, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న తమ కుటుంబీకులకు వైద్య సేవల నిమిత్తం ప్రభుత్వం నుంచి సీఎంఆర్ఎఫ్ సాయం అందించాలని కోరుతూ పలువురు ప్రత్తిపాటికి అర్జీలు అందించారు. వారి విజ్ఞప్తులు పరిశీలించిన ఎమ్మెల్యే, తప్పక న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. సీఎంఆర్ఎఫ్ అర్జీలను వెంటనే ప్రభుత్వానికి పంపించాలని కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. అర్జీలు ఇచ్చినవారిని ఉద్దేశించి మాట్లాడిన ప్రత్తిపాటి.. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నివాసముండే ప్రతి పేద, మధ్య తరగతి కుటుంబానికి సొంతిల్లు అందించాలన్న ధృఢసంకల్పంతో చంద్రబాబు ప్రభుత్వం ఉందని, ఇంటి నిర్మాణానికి జాగా లేని వారికి త్వరలోనే ఉచితంగా స్థలాలు మంజూరు చేయనుందని ప్రత్తిపాటి చెప్పారు. గ్రామాల్లోని వారికి 3 సెంట్లు, పట్టణాల్లోని వారికి 2 సెంట్ల స్థలం మంజూరు దిశగా ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించిందన్నారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా అమలుచేసిన జగనన్న కాలనీలు, సెంటు పట్టాల పంపిణీలోని అవకతవకల్ని సరిచేసి, అర్హులకు న్యాయం చేస్తుందన్నారు. గతంలో టీడీపీప్రభుత్వం నిర్మించిన టిడ్కో గృహాలు పొందిన లబ్ధిదారులు వాటిలో నివాసం ఉండకుండా నిరుపయోగంగా ఉంచడంపై స్పందించిన ప్రత్తిపాటి.. ఇళ్లు పొంది వాటిని సద్వినియోగం చేసుకోని వారి రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు చెప్పారు. లబ్ధిదారులు తమకు అప్పగించిన ఇళ్లలో నివాసం లేకుంటే. వారి రిజిస్ట్రేషన్లు రద్దుచేసి, వాటిని అర్హులైన ఇతరులకు కేటాయించనున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.



**ఆలమూరు, నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** రాజ్యాంగ హక్కుల సాధన కోసం ఈనెల 26న హలో మాల-చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆంధ్ర మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు సిద్ధాంతుల కొండబాబు అన్నారు. మంగళవారం ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామంలో ఆంధ్ర మాల మహానాడు జిల్లా కార్యదర్శి దడాల చంద్రరావు, మాల మహానాడు మండల ఉపాధ్యక్షులు గంటా మనోహర్ దాస్ ఆధ్వర్యంలో హలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల- చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26న నిర్వహించడం జరుగుతుందన్నారు. మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు.నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్లపై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు. అలాగే దేశంలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సీఆర్పీ సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే అవకాశం లేకుండా పోతుందని, వెంటనే 41 సీఆర్పీ సెక్షన్ రద్దు చేయాలన్నారు. ఇలాంటి 12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన ఆర్మీ స్టేట్వర్కింగ్ ప్రెసిడెంట్ బోణీ సంజయ్ కుమార్,ఆంధ్రా మాల మహానాడు కార్యదర్శి వాడే సురేంద్ర,బహుజన ఆర్మీ నాయకులు బోణీ ప్రసాద్,ఆంధ్ర మాల మహానాడు మండల సెక్రటరీ వరిగేటి సుధాకర్,జొన్నాడ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు రొక్కాల బాలరాజు,పోలినాటి రమేష్,మండల దళిత సంఘాల నాయకులు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నీతి నిజాయతి గల నాయకుడు ముద్రగడ.

మాజీ ఎంపీ, వంగా గీత





**శంఖవరం నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** రాజకీయాల్లో నీతి నిజాయతీ గల నాయకుడు మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం అని మాజీ ఎంపీ వంగా గీతా అన్నారు. మంగళవారం కిర్లంపూడి లో ముద్రగడ పద్మనాభం ను, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ గిరిబాబును కలిసారు. ముద్రగడ ను కలిసిన అనంతరం వంగా గీతా మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. చంద్రబాబు పాలనలో ఒక్క మెడికల్ కాలేజ్ కూడా తీసుకురాకుండా వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ చేసి పేద మధ్య తరగతి కుటుంబాలకు విద్య వైద్యం దూరం చేయడం లక్ష్యంగా చంద్రబాబు పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# విద్యతోనే సమగ్రాభివృద్ధి. హెచ్ఎం తిప్పయ్య.



**తుగ్గలి నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** విద్యతోనే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని ప్రధానోపాధ్యాయుడు తిప్పయ్య పేర్కొన్నారు. జాతీయ విద్యా దినాన్ని పురస్కరించుకొని నోవి హై స్కూల్ నందు మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ఉచిత విద్యను అందుబాటులోకి తెచ్చారన్నారు. మరియు ఆయన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు సి.సి.ఐ. ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్న నేతలు : మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా



**చిలకలూరిపేట నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్) :** నియోజకవర్గ పరిధిలోని ప్రత్తి పండించిన రైతాంగానికి గిట్టుబాటు ధరలను అందించే కార్యక్రమంలో భాగంగా, బుధవారం ఉదయం 10.30 గంటలకు సి.సి.ఐ.ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ప్రత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు గొట్టిపాటి రవి కుమార్,పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు,మాజీ మంత్రి ,స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ప్రారంభించనున్నారని వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరీముల్లా తెలిపారు. నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలోని వెంకట కృష్ణ ఎంటర్ప్రైజెస్ కంపెనీ యందు సదరు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నామని వారు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రత్తి రైతులను దృష్టిలో ఉంచుకుని మరో కొనుగోలు కేంద్రాన్ని కూడా త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని వారు తెలిపారు. అలాగే కనీస మద్దతు ధర క్వింటాలుకు 8,110/- చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుందని, సి.సి.ఐ.కొనుగోలు కేంద్రాలలో ప్రత్తిని అమ్మదలచుకున్న రైతులు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాలలో ఆధార్,పట్టదారు పాసు పుస్తకం జిరాక్స్ కాపీలు అందించి కిసాన్ యాప్ నందు స్లాట్ బుక్ చేసుకున్న అనంతరం ప్రత్తిని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలని వారు తెలిపారు. దళారుల చేతిలో మోసపోకుండా, ప్రతి ఒక్క రైతు తమ పంటను సిసిఐ కొనుగోలు కేంద్రాల ద్వారా మంచి ధరకు విక్రయించుకోవాలని ఈ సందర్భంగా యార్డు చైర్మన్ షేక్ కరీముల్లా మీడియా సమావేశంలో వెల్లడించారు ఈ సమావేశంలో, వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వర రావు, యార్డు కార్యదర్శి తిరుపతి రాయుడు లు ఉన్నారు .

# సేవా స్ఫూర్తి భక్తి తపనల సమ్మేళనం!

అన్నసమారాధనకు 200 కిలోల బియ్యం విరాళం, గర్భిణీలు రోగుల సేవలో ముందుండే కంబాల శ్రీనివాసరావు





**గోకవరం, నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం లో మానవతా విలువలు, ఆధ్యాత్మిక భావనలు కలగలసిన విశిష్ట సేవా కార్యక్రమాలకు ప్రతీకగా నిలుస్తున్నారు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు. సేవ, భక్తి, సమాజం పట్ల అంకితభావం ఆయన జీవన విధానమని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఇటికాయలపల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలోని ఉసిరి చెట్టు వద్ద నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు 200 కిలోల బియ్యాన్ని విరాళంగా అందించారు. కంబాల శ్రీనివాసరావు వ్యక్తిగతంగా హాజరుకాలేకపోయినప్పటికీ, ఆయన ఆదేశాల మేరకు రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు గ్రామస్థులతో కలిసి భక్తిశ్రద్ధలతో అన్నసమారాధనలో పాల్గొన్నారు. కార్యక్రమం ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలతో ప్రారంభమై, భక్తులందరికీ తీర్థప్రసాదాలు పంపిణీ చేయడం జరిగింది. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి ఆధ్యాత్మిక వాతావరణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, నాగ రమేష్, వీరాంజలి, దేశాల నరేష్, దోసపాటి సుబ్బారావు, నెల్లి శ్రీను, తటికొండ సురేష్, ధార శ్రీను తదితరులు పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రోగుల, గర్భిణీల సేవలో అచంచల తపన కంబాల శ్రీనివాసరావు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే కాకుండా మానవ సేవా కార్యక్రమాల్లోనూ తనదైన ముద్రవేశారు. గత రెండు సంవత్సరాలుగా గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ప్రతి మంగళవారం గర్భిణీలు మరియు రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తూ సమాజంలో ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ మంగళవారం కూడా ఆయన ఆధ్వర్యంలో రామసేన సిబ్బంది వీరబాబు, బాబీ, మనోజ్ తదితరులు సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ,సేవ అనేది మనసు నుంచి రావాలి. నా దగ్గరకు 'సహాయం కావాలి' అని వచ్చిన వారిని ఎప్పుడూ నిరాశపరచను. ఎవరైనా కష్టంలో ఉన్నప్పుడు వారిని ఆదుకోవడం నా ధర్మంగా భావిస్తున్నాను. సేవా కార్యక్రమాలు ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగుతూనే ఉంటాయి," అని అన్నారు.

# పండ్ల తోట సాగులో అధికారుల సూచనలు పాటించండి





**క్రిష్ణగిరి నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** పండ్ల తోటల సాగులో అధికారుల సూచనలు పాటించాలని అంబుడ్స్ మ్యాన్ డాక్టర్ ఆర్. సురేంద్ర కుమార్ రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని క్రిష్ణగిరి, బాపన దొడ్డి, కోయిలకొండ గ్రామాల్లో చిని పండ్ల తోటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ఏ పండ్ల తోటసాగులో నైన ఉద్యాన,వ్యవసాయశాఖ ల సూచనలతో పండ్ల మొక్కలకు తగిన మోతాదులోనే క్రిమిసంహారక మందులు వినియోగించాలన్నారు. పండ్ల తోటల సాగులో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని, పండ్ల తోటల సాగుకు ప్రభుత్వం సబ్సిడీపై పండ్ల మొక్కలను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ నాగ సులోచన టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# సున్నిపెంటలో దేవస్థాన సిబ్బందికి నిర్మించిన క్వార్టర్స్‌ను పరిశీలించిన కలెక్టర్ జి. రాజకుమారి



**సున్నిపెంట, శ్రీశైలం అఖండ భూమి న్యూస్నవంబర్11:** సున్నిపెంట ప్రాంతంలో శ్రీశైలం దేవస్థాన సిబ్బందికి నిర్మించిన నివాస క్వార్టర్స్‌ను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్వార్టర్స్ భవన నిర్మాణ నాణ్యత, సౌకర్యాల అందుబాటు, భద్రతా ప్రమాణాలు, పరిసరాల శుభ్రత వంటి అంశాలను సమీక్షించారు. నిరంతరం భక్తులకు సేవలందించే దేవస్థాన సిబ్బందికి తగిన వసతి, సౌకర్యాలు కల్పించడం ప్రాధాన్యత అంశం అన్నారు. క్వార్టర్స్ నిర్మాణం నాణ్యంగా, సమయానికి పూర్తి కావడంతోపాటు విద్యుత్, నీటి సరఫరా, పారిశుధ్య సదుపాయాలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శ్రీశైలం వంటి ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతంలో పనిచేసే సిబ్బందికి మెరుగైన వసతులు కల్పించడం ద్వారా వారు మరింత నిబద్ధతతో సేవలు అందించగలుగుతారన్నారు. నిర్మాణ ప్రగతి, వినియోగంలో ఉన్న భవనాల స్థితి, పునరుద్ధరణ అవసరాలపై ఇంజనీరింగ్ విభాగ అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# స్పీకర్ అయ్యన్న తాండవ రాక



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల తాండవ రిజర్వాయర్ లో బుధవారం చేప పిల్లలు ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణ విచ్చేయుచున్నారు కావున నాతవరం మండలంలో గల టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా నాతవరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ కోరారు

# బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర స్థాయి సమావేశానికి హాజరైన బీసీ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు



**యర్రగొండపాలెం నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** విజయవాడలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన ఎర్రగొండపాలెం బీసీ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్ రావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి క్రాంతి కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్వేత మార్కాపురం అధ్యక్షులు రాజేష్ ఎర్రగొండపాలెం బీసీ సంక్షేమ అధ్యక్షులు యాపర్తి వీరయ్య ప్రధాన కార్యదర్శి డాక్టర్ బట్ట పోతుల వెంకటేశ్వర్లు జిల్లా ఉపాధ్యక్షులు ఎడవల్లి రామయ్య గౌరవ అధ్యక్షులు బంగ్లా సుబ్బయ్య పండ్ల బ్రహ్మయ్య అధికార ప్రతినిధి ముటుకూరు వెంకటేశ్వర్లు సమన్వయ కమిటీ చైర్మన్ జిడ్డు వెంకటేశ్వర్లు అధ్యక్షులు మూఢమంచు బాలయ్య పుల్లలచెరువు ఈదమ్మ త్రిపురాంతకం అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ బీసీ నాయకులు ధనుంజయ పోకూరు వెంకటేశ్వర్లు ఆర్ల గోపాలకృష్ణ బలిజేపల్లి వెంకటేశ్వర్లు .

# ఆకలితో అలమటిస్తున్న పంచాయతీ కార్మికులు.

జీతాలు సకాలంలో ఇవ్వలేని స్థితిలోకూటమి ప్రభుత్వం.

ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక,జిల్లా ఉపాధ్యక్షుడు కోరుపోలు శ్రీను.



**దేవరాపల్లి, నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా,దేవరాపల్లి మేజర్ పంచాయతీ లో పనిచేస్తున్నటువంటి పారిశుధ్య కార్మికులు (స్వీపర్లు) కు సుమారుగా 8 నెలల నుండి జీతాలు ఇవ్వకపోవటం వలన చాలా ఇబ్బందులు పడుతున్నారని, ప్రతిరోజు ఉదయం 3 గంటల నుండి గ్రామం అంతా తిరిగి చెత్తాచెదారాన్ని సేకరించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నటువంటి కార్మికులకు ఇలా జీతాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించడం బాధాకరమని, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు కోరుపోలు శ్రీను అన్నారు. ఒక్క నెల జీతాలు ఆలస్యం అయితేనే రోడ్డు ఎక్కేటటువంటి ఉద్యోగ సంఘాలు,నాయకులు ఉన్నారని, అటువంటిది 8 నెలలుగా జీతాలు అందకపోయినా ఆర్థిక ఇబ్బందులు,ఒడిదులుకొని భరిస్తూ వారు పనిచేస్తున్నారని. వీళ్ళందరూ దళితు కులస్తుల అవడం వలన,వీళ్ళు ఏమి బయట మాట్లాడలేరని, ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దుర్మార్గమని, వెంటనే వీరి యొక్క జీతాలను విడుదల చేయాలని దేవరాపల్లి ఎంపీడీవో గారికి వినతి పత్రం ద్వారా తెలియజేశామని, ఈ నెలాఖరు లోపల వారికి జీతాలు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని, ఈ నెలాఖరు లోపుగా జీతాలు ఇవ్వలేని పక్షంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రజా సంఘాల అన్నింటినీ కలుపుకొని ఎంపీడీవో ఆఫీస్ ముట్టడిస్తామని, వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని, ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు కోరుపోలు శ్రీను అన్నారు.

# దేశ నిర్మాణంలో అజాద్ పాత్ర అజరామం : చైర్మన్ షేక్ రఫాని

మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా

తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం అజాద్ జయంతి వేడుకలు




**చిలకలూరిపేట నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** స్థానిక మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధులు తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం అజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పాల్గొని అధికారులతో కలసి కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా స్వాతంత్ర ఉద్యమ సమయంలో దేశానికి ఆయన చేసిన సేవలను , స్వాతంత్రం సాధించిన అనంతరం ఈ దేశ నిర్మాణం లో వారి ప్రతిభ పాటవాలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ. షేక్ అబ్దుల్ రహీం. మేనేజర్ మొహిద్దిన్ , రాజేంద్ర.సానిటరీ ఇనస్పెక్టర్ సి హెచ్ రమణ రావు. మెప్మ సి వో లు,తదితర సిబ్బంది పాల్గొన్నారు

# విధులకు డుమ్మా కొట్టిన సచివాల సిబ్బంది.

సచివాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో.

సచివాలయంలో సిబ్బంది లేక షాక్ తిన్న ఎంపీడీవో.





**తుగ్గలి నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** తుగ్గలి మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామపంచాయతీ నందు తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్ అకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి తప్ప మిగతా సచివాలయ సిబ్బంది లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శి ని ఆరాధిశారు. విధులపై నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందికి నోటీసులో జారీ చేశారు. దీనిపై మూడు రోజులలో వివరణ ఇవ్వకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఇలాంటి సందర్భాలు సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో సరిగా లేరని గ్రామ ప్రజలు కూడా ఆయనకు వివరించారు.

# ఇండస్ట్రియల్ పార్కు శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరించిన ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం నవంబర్ 11 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలం గంగా పాలెం గ్రామంలో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చే కనిగిరిలో వర్చువల్ గా యర్రగొండపాలెం మండలం గంగాపాలెం ఎమ్మెస్ ఎం ఇ ఇండస్ట్రియల్ పార్క్ శంకుస్థాపన కార్యక్రమాన్ని లైవ్ లో వీక్షించి శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరించిన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు. ఎలక్షన్ బాబు మాట్లాడుతూ యర్రగొండపాలెం నియోజకవర్గానికి ఎమ్మెస్ ఎం ఇ ఇండస్ట్రియల్ పార్క్ రావడం, సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పార్క్ కు శంకుస్థాపన చేసుకోవడం ఎంతో శుభపరిణామమన్న టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559